www.prajasakti.com
ప్రజాశక్తి
బుధవారం 1 మే 2024 8 పేజీలు
తూర్పుగోదావరి కాకినాడ కోనసీమ

రాష్ట్రం 20 ఏళ్లు వెనక్కి

- పదేళ్ల వైసిపి, టిడిపి పాలనపై షర్మిళ విమర్శ
- అంబాజీపేట న్యాయ్ యాత్ర సభలో పాల్గొన్న పిసిసి ఛీఫ్

ప్రజాశక్తి - అమలాపురం/అంబాజీపేట

టిడిపి, వైసిపిల పదేళ్ల పాలనలో రాష్ట్రం 20 ఏళ్లు వెనక్కి పోయిందని ఎపి పిసిసి ఛీఫ్ వైఎస్.షర్మిళ విమర్శించారు. మంగళవారం అంబాజీపేటలో నిర్వహించిన న్యాయ్ యాత్ర సభలో ఆమె మాట్లాడారు. గడిచిన ఐదేళ్లలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలను ఏ మేరకు నెరవేర్చాడని ప్రశ్నించారు. ఎందుకు వైసిపికి ఓటు వేయాలన్నారు. వైఎస్ఆర్ తెచ్చిన సంక్షేమ పథకాలకు జగన్ తిలోదకాలు ఇచ్చారన్నారు. 2014 నుంచి 2024 వరకు చెరో ఐదేళ్ల పాటు చంద్రబాబు, జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని పాలించారన్నారు. ఈ సమయంలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారన్నారు. ఈ పదేళ్లలో ఒక్క పరిశ్రమ కూడా రాష్ట్రానికి రాలేదన్నారు. దళితులను గుండు కొట్టించి అవమానించిన తోట త్రిమూర్తులకు మండపేట అభ్యర్థిగా పోటీ చేయిస్తున్నారని, దళిత యువకుడిని చంపి డోర్ డెలివరీ చేసిన ఎంఎల్‌ఎ అనంతబాబుపై ఎలాంటి చర్యలూ లేవన్నారు. దళితుల పట్ల ఏ మాత్రం చిత్తశుద్ధి ఉందో ఈ ఘటనలే చెబుతున్నాయన్నారు. రాష్ట్రంలో ఉన్న ప్రతిపక్షం, పాలక పక్షం ప్రజల పక్షాన నిలవకుండా కేంద్రంలో బిజెపికి తొత్తులుగా మారాయన్నారు. ప్రత్యేక హోదా, విభజన హామీలను కేంద్రంలో బిజెపి ప్రభుత్వం తుంగలో తొక్కిందన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే ప్రత్యేక హోదా వస్తుందన్నారు. పేదల జీవితాలు బాగుపడతాయన్నారు. ఇండియా వేదికగా కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం, ఆప్, తదితర పార్టీలు ఎన్నికల్లో పోటీ చేస్తున్నాయన్నారు. ప్రజలందరూ ఇండియా బ్లాక్‌కు మద్దతు ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. సిపిఎం జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రానికి అన్యాయం చేసిన బిజెపికి, దానితో అంటకాగుతున్న వైసిపి, టిడిపి, జనసేన పార్టీలకు ఈ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలన్నారు. బిజెపి అవలంబిస్తున్న మతోన్మాద విధానాలను తిప్పికొట్టాలన్నారు. రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. సిపిఐ జిల్లా కార్యదర్శి సత్తిబాబు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిపించడానికి కృషి చేయాలన్నారు. దేశం, రాష్ట్రం నుంచి బిజెపిని తరిమికొట్టాలన్నారు. ఈ సమావేశంలో రాజమండ్రి పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి గిడుగు రుద్రరాజు, అమలాపురం పార్లమెంట్ అభ్యర్థి జంగా గౌతమ్; రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహ్మద్ ఆరీఫ్, డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా నియోజకవర్గాల కాంగ్రెస్ అభ్యర్థులు కొండేటి చిట్టిబాబు, కామన ప్రభాకరరావు, అయితాబత్తుల సుభాషిణి, పాలెపు ధర్మారావు, రౌతు ఈశ్వరరావు, కోట శ్రీనివాసరావు, సరెళ్ల ప్రసన్న కుమార్, ఏఐసిసి సభ్యులు యార్లగడ్డ రవీంద్ర, మాచవరపు శివన్నారాయణ, కొండేటి వెంకటేశ్వరరావు, కొండేటి వికాస్, నేతల నాగరాజు, బొంతు రాజేంద్రప్రసాద్, నాగవరపు నాగరాజు, సిహెచ్.రామజోగేశ్వరరావు, సిపిఎం నాయకులు పితాని ఆనందరావు, ఆర్య శ్రీను, ములపర్తి మోహనరావు, అంబటి శ్రీనివాస్, మహ్మద్ ఇస్మాయిల్, నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజలకు అభివాదం చేస్తున పిసిసి ఛీఫ్ షర్మిళ

సభలో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కన్వీనర్ వెంకటేశ్వరరావు

తారెత్తిస్తున్న ఎండలు

విలవిల్లాడుతున్న జనం
41 డిగ్రీలకు పైగా పగటి ఉష్ణోగ్రతలు
రోజు రోజుకు పెరుగుతున్న వేడిగాలులు

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

ఎండలు తారెత్తిస్తున్నాయి. జిల్లాలో 41 డిగ్రీలకు పైగా పగటి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. దీంతో ప్రజలు విలవిల్లాడుతున్నారు. రోజు రోజుకూ పెరుగుతున్న వేడి, వడగాల్పులతో బెంబేలెత్తుతున్నారు. ఉదయం 8 గంటల నుంచే భానుడు తన ప్రతాపాన్ని చూపుతున్నాడు. సాయంత్రం 8 గంటలు దాటినా వేడి తగ్గడం లేదు. మధ్యాహ్న సమయంలో వడగాల్పులు వీస్తున్నాయి. మంగళవారం జిల్లాలో సరాసరి 41 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదు కావడం ఆందోళనకు గురిచేస్తోంది. వేడి, ఉక్కపోత భరించలేక ప్రజలు విలవిల్లాడుతున్నారు.

బయట అడుగుపెట్టాలంటే...

ఎండలకు బయటకు వెళ్లడానికి జనం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో మాత్రమే బయటకు వస్తున్నారు. మధ్యాహ్నం సమయంలో వీధులన్నీ బోసిపోతున్నాయి. ప్రధాన సెంటర్లలో కర్ఫ్యూ వాతావరణం నెలకొంటోంది. ఎండల బారి నుంచి రక్షణ పొందాలంటే అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు చెబుతున్నారు. రానున్న రోజుల్లో ఎండలు మరింత ఉగ్రరూపం దాల్చే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ అధికారులు పేర్కొంటున్నారు. పచ్చగా కళకళలాగే ఈ జిల్లాలో భిన్న వాతావరణం ఉంటోంది. పచ్చని పంటపొలాలు ఉన్న చోట సైతం భానుడు భగ్గుమంటున్నాడు. కాకినాడ రూరల్, పెద్దాపురం, సామర్లకోట వంటి ప్రాంతాల్లో పరిశ్రమలు పెద్ద 2లో..

ఎండతో బోసిపోయిన పిఠాపురంలో పాదగయ దేవస్థానం జంక్షన్

బ్యాంకు ఖాతాల్లోకి పించన్ల సొమ్ము 3పేజీ
మద్యాన్ని పోత్సహించే పార్టీలకు బుద్ధి చెప్పాలి 6పేజీ
ప్రత్యేకహోదాపై నాయకులను నిలదీయండి 5పేజీ

కార్టూ'నిజం'


కుమారుని ఆగడాలతో విసుగుపోయిన తండ్రి

అందరిలానే ఆ తండ్రి పిల్లల భవిష్యత్తు కోసం ఎన్నో కలలు కన్నాడు. కుమారుడు తనకు అండగా నిలుస్తాడన ుకున్నాడు.. చేదోడోవాదోడుగా ఉంటాడని ఆశించాడు. తన తర్వాత కుటుంబానికి పెద్ద దిక్కుగా మారతాడనుకున్నాడు.. కాని తండ్రి ఆశలపై ఆ కొడుకు నీళ్లు చల్లాడు.. ప్రయోజకునిగా తయారవుతాడు అనుకున్న కొడుకు వ్యసనాలకు బానిసయ్యాడు.. కుటుంబ బాధ్యతను ఎత్తుకుంటాడనుకున్న తనయుడు రౌడీషీటర్ అవతారం ఎత్తాడు. పాతికేళ్లుగా పెంచిన కొడుకు పశువుగా మారడాన్ని ఆయన సహించలేకపోయాడు. రోజురోజుకూ కుమారుని ఆగడాలు మితిమీరడంతో కుంగిపోయాడు. ఇక పూర్తిగా అదుపుతప్పాడని భావించిన ఆయన కన్నకొడుకునే కడతేర్చాడు. ఈ విషాదకర ఘటన కాకినాడ రూరల్ మండలం ఇంద్రపాలెంలో సోమవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది.

మత్తుకు బానిసైన తనయుడిని కడతేర్చిన వైనం
కాకినాడ రూరల్ మండలం ఇంద్రపాలెంలో ఘటన

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

ఇంద్రపాలెం గ్రామం వివేకానంద స్కూల్ వీధిలో ఓ ఇంట్లో గుడాల బుజ్జి తన భార్య, కుమార్తె కుమారునితో కలిసి ఉంటున్నాడు. ఇటీవలే కుమార్తెకు వివాహం చేశాడు. కుమారుడు గుడాల అరవింద్(25) ఇంటర్ వరకూ చదివి మానేశాడు. జులాయిగా తిరుగుతూ చెడు వ్యసనాలకు బానిసయ్యాడు. మద్యానికి బానిసయ్యాడు. రోజూ తాగొచ్చి ఇంట్లో వారితోనూ, బయట వారితోనూ గొడవలు పడేవాడు. గ్రామంలో జరిగిన పలు గొడవల్లోనూ అరవింద్ హస్తం ఉండేది. ఇటీవలే ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి కారు డ్రైవర్‌పైనా కత్తితో దాడి చేసిన ఘటనలో నిందితుడు. మద్యంతో పాటూ గంజాయి, ఇతర డ్రగ్స్‌కు అరవింద్ అలవాడు పడ్డాడు. రోజూ డ్రగ్స్ సేవించి ఇంటికి రావడం, డబ్బులు కోసం రచ్చ చేయడం అరవింద్‌కు అలవాటుగా మారింది. అతడి ఆగడాలకు తల్లిదండ్రులు సైతం విస్తుపోయారు. రోజూ మాదిరిగానే సోమవారం రాత్రి కూడా ఇంటికి మత్తులో వచ్చాడు. ఈ నేపథ్యంలో తండ్రి బుజ్జితో గొడవ పడ్డాడు. అనంతరం మత్తులోకి జారు 2లో..

మృతుడు అరవింద్

నేడు 'ఎన్నికల భారతం' గ్రంథం ఆవిష్కరణ

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం (అరసం) ప్రచురించిన "ఎన్నికల భారతం" కవితా సంకలనం గ్రంథావిష్కరణ తూర్పుగోదావరి జిల్లా అభ్యుదయ రచయితల సంఘం(అరసం) ఆధ్వర్యంలో బుధవారం జరుగనుంది. ఉదయం 9:30 గంటలకు స్థానిక గణేష్ చౌక్ లోని ది రాజమండ్రి ప్రెస్ క్లబ్‌లో ఈ కార్యక్రమం జరుగుతుందని అరసం జిల్లా అధ్యక్షులు పడాల వీరభద్రరావు తెలిపారు. రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు ముప్పాళ్ల సుబ్బారావు గ్రంథాన్ని ఆవిష్కరిస్తారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా జరిగే సభకు అరసం జిల్లా అధ్యక్షులు డాక్టర్ కర్రి రామారెడ్డి అధ్యక్షత వహిస్తారని ఆయన తెలిపారు. అభ్యుదయ రచయితలు, ప్రజాస్వామ్యవాదులు, నగర ప్రజలు ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

ఓటర్ స్లిప్‌లను పంపిణీ చేయాలి

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం రూరల్

రూరల్ నియోజకవర్గంలో 2,72,826 మంది ఓటర్లకు ఓటరు గుర్తింపు స్లిప్స్ అందజేసేందుకు 267 మంది బి ఎల్ వో లు ఇంటింటికీ తిరిగి వారికీ ఓటర్ స్లిప్స్ అందచేసి, సంతకాలు తీసుకోవాలని ఆర్ఒ తేజ్ భరత్ అన్నారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో బిఎల్ఒలకు ఓటర్ స్లిప్స్‌ను అందజేశారు. ఆర్ఒ తేజ్ భరత్ మాట్లాడుతూ ఎన్నికల్లో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించు కునేందుకు వారు ఓటు హక్కును కలిగి ఉన్నారని నిర్ధారణ, పోలింగ్ కేంద్రాల వివరాలు తెలియ చెయ్యడం , అందుకు నిర్ధారణ ప్రక్రియ లో ఓటరు స్లిప్ జారీ ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. ఓటరు స్లిప్ ద్వారా ఓటు హక్కును వేసేందుకు అవకాశం లేదనీ, ఎపిక్ కార్డు లేదా ఎన్నికల కమిషన్ గుర్తించిన ఫొటో ఆధారిత గుర్తింపు కార్డు తప్పని సరి అని తెలియజేశారు. సమా వేశంలో సహాయ రిటర్నింగ్ అధికారులు ఐ.సాయి బాబా, కొండయ్య, వైవికె.అప్పారావు, బి.రమాదేవి, బిఎల్‌ఒలు పాల్గొన్నారు.

ఓటర్ స్లిప్పుల పంపిణీకి చర్యలు

తాళ్లపూడి. ఓటు వేసేందుకు అవసరమైన సమాచారాన్ని తెలుసుకునేలా ముద్రించిన సమాచార స్లిప్పులను బిఎల్‌ఒలు ఓటర్ లకు అందించేందుకు చర్యలు తీసుకున్నామని డిటి భారతి, ఎఎస్ఒ జోడాల వెంకటేశ్వరరావు తెలిపారు. దీనికి సంబంధించి ఆయా సమాచార స్లిప్పులను సంబంధిత అధికారులకు మంగళవారం అందజేశారు.

మాట్లాడుతున్న ఆర్ఒ తేజ్ భరత్

సి- విజిల్ ఫిర్యాదులపై చర్యలు

ప్రజాశక్తి-అమలాపురం

సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలపై సివిజిల్ యాప్ ద్వారా అందిన ఫిర్యాదులపై తీసుకున్న చర్యలు ఈ విధంగా ఉన్నాయని సిపిఒ వెంకటేశ్వర్లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సి విజిల్ యాప్ ద్వారా పౌరుల నుంచి ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనల పై అందిన ఫిర్యాదులు రోజువారి నివేదిక ప్రకారం ఏప్రిల్ 29న 8 ఫిర్యాదులు ఎన్నికల ప్రవర్తన నియమాలు ఉల్లంఘనలపై ఫిర్యాదులు అందగా వీటిలో 2 ఫిర్యాదులు ఎన్నికల నియమావళి ఉల్లంఘనలకు సంబంధించినది కాదని ధవీకరించామన్నారు. మిగిలిన 6 ఫిర్యాదులలో 4 వంద నిమిషాల్లోపు పరిష్కరించామన్నారు. ని రెండు ఫిర్యాదులు పెండింగ్లో ఉన్నాయనితెలిపారు. సి విజిల్ యాప్ ద్వారా మార్చి నెల 16 వ తేదీ నుంచి ఏప్రిల్ 29 వరకు ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘ నలకు సంబంధించి 556 ఫిర్యాదులు రాగా వాటిలో 106 ఫిర్యాదులు ఎన్నికల ప్రవర్తన నియమావళికి సంబంధిం చినవి కావని ధ్రువీకరించామన్నారు. మిగిలిన ఫిర్యా దులు 450 ఉండగా వాటిలో 100 నిమిషాల లోపు 412 ఫిర్యాదులను పరిష్కరించామన్నారు. మిగి లిన 38 ఫిర్యాదులను వంద నిమిషాలు పైబడిన తర్వాత పరిష్కరించామన్నారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వారి ద్వారా జిల్లాకు సంబంధించి మార్చి నెల 16వ తేదీ నుంచి ఏప్రిల్ 29 వ తేదీ వరకు 44 ఫిర్యాదులు ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనల పై రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వెలగపూడి నుంచి అందాయన్నారు. వీటిలో 33 ఫిర్యాదులను పరిష్క రించామన్నారు. 11 ఫిర్యాదు మాత్రం పెండింగ్లో ఉన్నాయని తెలిపారు.

2న ముస్లిం మైనార్టీల ఆత్మీయ సమావేశం

ప్రజాశక్తి-ఉండ్రాజవరం

ముస్లిం మైనారిటీల ఆత్మీయ సమావేశం ఈ నెల 2వ తేదీన నిర్వహిస్తారని, మండల ముస్లిం మైనారిటీ సోదరులందరూ తప్పనిసరిగా హాజరు కావాలని ఉండ్రాజవరం మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు షేక్ షాజహాన్ మంగళవారం పిలుపునిచ్చారు. ఆయన మాట్లాడుతూ నిడదవోలులో, కాపు కళ్యాణ మండపం లో ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే ఈ ఆత్మీయ సమావేశం నిర్వహిస్తారన్నారు.

సూర్య ప్రకాష్‌కు ఆటో యూనియన్ మద్దతు

ప్రజాశక్తి -రామచంద్రపురం

పట్టణ ఆటో యూనియన్ ఆత్మీయ సమావేశం లో తాము వైసిపి అభ్యర్థి పిల్లి సూర్య ప్రకాష్ మద్దతు ప్రకటిస్తున్నామని తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పిల్లి సూర్య ప్రకాష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సూర్య ప్రకాష్ మాట్లాడుతూ ఆటో యూనియన్లకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు .పట్టణ ఆటో యూనియన్ సంఘం నాయకులు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో సూర్య ప్రకాష్ కి పూర్తి మద్దతుతో గెలిపించుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం పట్టణ ఆటో యూనియన్ సంఘాల ప్రెసిడెంట్లు, సెక్రెటరీలు, డ్రయివర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

గ్రామాల్లో వేగుళ్ల ప్రచారం

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

మండలం లోని వెదురుమూడి, నల్లూరు, కాలేరు , టేకి , గ్రామాలలో కూటమి బలపరిచిన మండపేట నియోజకవర్గం టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి వేగుళ్ళ జోగేశ్వరావు మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు ముత్యాల వెంకటరావు, బోనం శ్రీనివాస్, నరాల వీర రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

చేనేతలతో ఆత్మీయ సమావేశం

మండపేట సీతారామ కళ్యాణ మండపంలో మంగళవారం చేనేతల ఆత్మీయ సదస్సు ఎంఎల్‌ఎ వేగుళ్ళ జోగేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. చేనేతల సంక్షేమం, అభివద్ధి కూటమి ప్రభుత్వం తోనే సాధ్యమని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో దేవాంగ సంఘ ప్రముఖులు మాచవరం ఏడుకొండలు, తదితరులు పాల్గొన్నారు.

మండల పరిషత్ సమావేశంలో సమస్యలపై ఏకరువు

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

కపిలేశ్వరపురం మండల పరిషత్ సమావేశం మంగళవారం ఎంపిపి మేడిశెట్టి సత్యవేణి అధ్యక్షతన నిర్వహించారు. ఎంపిడిఒ కొండలరావు శాఖల వారీగా సమీక్ష నిర్వహించారు. మండలంలో సమస్యలపై సభ్యులు ఏకరువు పెట్టారు. విద్యాశాఖకు సంబంధించి ఎలాంటి సమాచారం ప్రజా ప్రతినిధులకు చెప్పకుండా ఎంఇఒ కె.తాతారావు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అచ్యుతాపురం ఎంపిటిసి సభ్యుడు పలివెల మధు అన్నారు. ప్రజా ప్రతినిధులకే సమాధానం చెప్పకపోతే తాను ఎందుకని, సామాన్యులకు ఏం చెబుతారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామాల్లో విద్యుత్ సమస్యల పట్ల సంబంధిత శాఖ అధికారులు సిబ్బంది పట్టించుకోవడంలేదని పలువురు సభ్యులు సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. వేసవి లో విద్యుత్ సమస్యలపై నిర్లక్ష్యం వ్యవహరించడం సరికాదని ఎంపిపి సత్యవేణి, ఎంపిడిఒ కొండలరావు అన్నారు. సమావేశాలకు రాని అధికారులపై చర్యలు తీసుకోవాలని సభ్యులు పేర్కొన్నారు . వేసవి దృష్ట్యా తాగునీరు, శానిటేషన్, తదితర సమస్యలపై ఆయా శాఖల అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా చర్య లు చేపట్టాలని ఎంపిపి సత్యవేణి ఆదేశించారు. సమావేశంలో మండల పరిషత్ ఎఒ ప్రకాష్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు .

ఘనంగా శ్రీశ్రీ జయంతి

ప్రజాశక్తి-కడియం

అరసం అధ్యక్షులు గండి స్వామి ప్రసాద్ ఆధ్వర్యంలో మంగళవారం కడియం లో శ్రీ శ్రీ జయంతిని ఘనంగా నిర్వహించారు. చెల్లపిల్ల వెంకట శాస్త్రి కళాసేవా సమితి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అడపా సుబ్రహ్మణ్యం, చిలుకూరి శ్రీనివాసరావు, చెల్లపిల్ల గౌరవ అధ్యక్షులు తోరాటి వసంతరావు, దువ్వూరి సుబ్బమ్మ స్మారక కమిటీ ప్రధాన కార్యదర్శి చిక్కాల ఈశ్వరరావు తదితరులు పాల్గొని శ్రీశ్రీ తెలుగు సాహితీ సేవలను వివరించారు. అంతకుముందు శ్రీ శ్రీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

కాంగ్రెస్ పార్టీ కరపత్రాల పంపిణీ

ప్రజాశక్తి-నల్లజర్ల

కాంగ్రెస్ పార్టీ కరపత్రాలను ఇంటింటా తిరిగి పంచి పెడుతూ తమ అభ్యర్థి సోడ దాసి మార్టిన్ లూథర్ గెలుపుకోసం హస్తం గుర్తుపై ఓట్లు వేయాలని ఏడుకొండలు మంగళవారం ప్రచారం చేశారు. గోపాలపురం నియోజకవర్గం నల్లజర్ల మండలం చోడవరం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టో తో పాటు అభ్యర్థి, పార్టీ గుర్తుతో కలిగిన కరపత్రాలను కాలినడకన, తిరుగుతూ తమ పార్టీ గతంలో ప్రజలకు చేసిన సేవలను వివరిస్తూ కరపత్రాలను ఇంటింటికీ పంపిణీ చేస్తున్నట్లు ఏడుకొండలు తెలిపాడు.

కడియంలో ఆరోగ్య సురక్ష

ప్రజాశక్తి-కడియం

గ్రామంలో సచివాలయం - 2 పరిధిలో మంగళవారం ఆరోగ్య సురక్ష కార్యక్రమం క్యాంప్ ఇంచార్జ్ డాక్టర్ ఎం.మణిజ్యోష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. శిబిరంలో 278 మంది రోగులకు వైద్య పరీక్షలు చేసి మందులు అందించారు. 39 మందికి కంటిపరీక్షలు నిర్వహించారు. డాక్టర్ ఎన్.నాగసాయి మౌర్య, ఆర్థోపిడీషియన్ టి.దొర బాబు(రాజమహేంద్రవరం), రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రి ఆప్తాల్మిక్ టెక్నిషియన్ డి.సాంబయ్య కంటి పరీక్షలు నిర్వహించారు. వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

విశ్వరూప్‌నకు రజకుల సంఘీభావం

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

రాష్ట్ర రవాణా శాఖ మంత్రి అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ వైసిపి అభ్యర్థి పినిపే విశ్వరూప్ కు రజక సంఘం సంఘీభావం తెలిపింది. ఈ మేరకు మంగళవారం రజక సంఘం మండల అధ్యక్షుడు సామంతకుర్తి చిరంజీవి ఆధ్వర్యంలో రజక నాయకులు అభ్యర్థి విశ్వరూప్ ను కలిసి సత్కరించారు. రజకులంతా వైసిపి కి పట్టుబడి ఉన్నామని విశ్వరూప్ గెలుపుకు తామంతా కృషి చేస్తున్నట్టు తెలిపారు. సంఘీభావం తెలిపిన వారిలో రజక కార్పొరేషన్ డైరెక్టర్ బొర్రాపాలెపు సత్యనారాయణ, దేవస్థానం డైరెక్టర్ కోరుమిల్లి అనంత్,బొర్రాపాలెపు సూర్యనారాయణ, ఉప్పలగుప్తపు ఈశ్వరరావు,చెయ్యేటి వెంకటేష్ తదితరులు ఉన్నారు.

తారెత్తిస్తున్న ఎండలు

ఎత్తున ఉండడంతో వాతావరణంలో కాలుష్యం అధికమవ్వడంతో మరింత వేడి పెరిగింది.

ఉపాధి కూలీల వెతలు..

ఎండ వేడిమిని తట్టుకోలేక ఉపాధి కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.పని ప్రదేశంలో అధికారులు సరైన సౌకర్యాలు కల్పించకపోవడంతో కూలీలు ఎండబారిన పడుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. జిల్లాలో పలు చోట్ల పని ప్రదేశాల్లో తాగునీటి సరఫా కూడా లేదని కూలీలు చెబుతున్నారు. నీడ కోసం వేయాల్సిన టెంట్లు మూడేళ్లుగా ప్రభుత్వం సరఫరా చేయడం లేదు. దీంతో కూలీలంతా తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉదయం 8 గంటలకే వేడి పెరుగుతుండడం వలన పనులు చేయలేకపోతున్నామని చెబుతున్నారు.

ఉపశమనం కోసం పరుగులు

ప్రజలు ఎండల తీవ్రతకు అల్లాడి పోతున్నారు. వేడి తీవ్రత నుంచి ఉపశమనం పొందేందుకు చల్లని పానీయాల కోసం ఎక్కడ బడితే అక్కడ నిలిచిపోతున్నారు. కొబ్బరి నీళ్ల, కర్బుజా, పండ్ల రసాలు, చెరకు రసం ఇతర పానీయాలు తాగుతున్నారు. ఎండలు మండు తుండడంతో జిల్లా కేంద్రం కాకినాడతో పాటు ఆయా మండల కేంద్రాల్లో కూల్ డ్రింక్ షాపులు, జ్యూస్ సెంటర్లు ఎక్కువ య్యాయి. ఎండలో తిరిగే వాహన దారు లు, కార్యాలయాల్లో పనిచేసేవారు, ఫీల్డ్ వర్క్ చేసేవారు వేడిమికి తట్టుకోలేక సేదతీరేందుకు వీటిని ఆశ్రయిస్తు న్నారు.

కుమారుని ఆగడాలతో విసుగుపోయిన తండ్రి

(మొదటి పేజీ తరువాయి)

కున్నాడు. కుమారుని ఆగడాలను భరించలేని ఆయన అదేరోజు అర్ధరాత్రి నిద్రపోతున్న అరవింద్ తలపై ఇనుపరాడ్‌తో కొట్టి హతమార్చాడు. ఎంతో సౌమ్యుడిగా, గ్రామంలో మంచి వ్యక్తిగా పేరున్న గుడాల బుజ్జి తన కన్న కొడుకునే హతమార్చాడనే విషయాన్ని గ్రామస్తులు జీర్ణించుకోలేకపోతున్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE: KAKINADA

O.S. No.243 / 2021

Between:

Smt. Nakka Lakshmi ...Plaintiff

And

Abbireddy Lakshmana Reddy ...Defendant

To: Defendant:

Abbireddy Lakshamana Reddy, S/o. Papireddy, Employee, P.C. No.1637, R/o. Gurrayyadoddi, Nagulapalli Village and Post, U.Kothapalli Mandal, E.G. District. Presently working at Anti Naxal Squad Party, Kakinada, East Godavari District.

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టువారు ద్వారాను ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను తీసుకొనక ఉద్దేశ్యపూర్వకంగా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం ది.**14-05-2024** సం॥రం తేదీకి వాయిదా వేసినారు. ఆరోజు ఉదయం **10.30** ని॥లకు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని పై కోర్టువారి ఎదుట హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలియపర్చుకోవలెను. లేనియెడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

P.V.BHAVANNARAYANA, P.V.S.P. SRI RAMACHANDRA MURTHY, Advocates

D.No.1-5-21, Kondayyapalem

Kakinada, Cell: 9848294280

పాస్‌పోర్టు పోయినది

తూ.గో.జిల్లా, నిడదవోలు మండలం, నిడదవోలు పట్టణం, డి.నెం.9-3-18 కాపురస్తుడు అయిన షేక్ సయ్యద్ బాజి, తండ్రి: లాల్ మహమ్మద్ అను నా కుమార్తె, **SHAIK KHURSHEED BAGEM, W/O ZAVAIED QUARASHIE,** యొక్క **పాస్‌పోర్టు నెం.H0411651** మరియు నా యొక్క మనుమడు **ASHRAF SHAIK, S/O ZAVAIED QUARASHIE** యొక్క పాస్‌పోర్టు నెం.**P6669614,** 2021లో కరోనా టైమ్‌లో నా యొక్క స్వగ్రామంలో అనగా నిడదవోలులో నేను శాంతి నగర్ నుంచి యర్నగూడెం రోడ్డులో ఇల్లుమారుతుండగా నా కుమార్తె యొక్క పాస్ పోర్టు మరియు నా యొక్క మనుమడు యొక్క పాస్‌పోర్టు పోయినది. కావున ఎవరికైనా దొరికినచో నాకు అందజేయగలరు.

షేక్ సయ్యద్ బాజి

ఫోన్: 9440933789

ప్రకటన

మహారాజశ్రీ 2వ అదనపు జిల్లా జడ్జి అమలాపురం వారి కోర్టులో

EP 3/2024 .O.S .No.24/2014

Between

నామన ప్రసాదరావు

S/o మోహనరావు 54సం॥లు

వ్యాపారం మహిపాలవీధి అమలాపురం

అంబేద్కర్ కోనసీమ జిల్లా **-వాది - డిక్రిహోల్డర్**

మరియు

గుత్తాల సుజాత

W/o వీరాస్వామి, 64సం॥లు

D.No. 7-3-58, యర్రమిల్లివారివీధి, అమలాపురం

డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా - **ప్రతివాది-జె.డి.ఆర్**

పై నెంబరు EP గ్రంధములో ప్రతివాది - జె.డి.ఆర్ అయిన మీకు ఎన్ని పర్యాయములు నోటీసు పంపిననూ మీపై అమలు జరగనందున, శ్రీకోర్టువారు పత్రికా ప్రకటన ద్వారా అమలు జరుపుటకు ఉత్తర్వులు జారీచేసినందును, జె.డి.ఆర్ ప్రతివాది అయిన మీకు వాయిదా తేది-10-5-2024వ తేదిన ఉదయం 10గం॥30ని॥లకు పైకోర్టులో స్వయంగా గాని, న్యాయవాది ద్వారా గాని హాజరై అక్షేపణలు ఉన్నచో తెలియపర్చుకోవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుములంగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

అమలాపురం

29-4-24

పోలిశెట్టి తమ్మేశ్వరరావు

డిక్రీహోల్డర్ తరపు న్యాయవాది

అమలాపురం, సెల్:9246915789

పబ్లిక్ నోటీస్

నా క్లయింటు కాకినాడ రూరల్, సర్పవరం గ్రామ కాపురస్తులైన నిమ్మన అప్పారావు గారి కుమారుడు **నిమ్మల మణికంఠ సుబ్రహ్మణ్య స్వామి** నాకు ఇచ్చిన సంజాయిషీపై యావన్మంది ప్రజానీకానికి తెలియ జేయునది ఏమనగా,

లోగడ నా క్లయింట్ ఘంటసాల శ్రీధర్‌తో 2013 నుండి 2016 వరకు ఉమ్మడిగా స్పేర్‌పార్ట్స్ యొక్క వ్యాపారం సర్పవరం నందు చేసేవారు. ఆసమయంలో నా క్లయింటు వ్యాపార లావాదేవీల నిమిత్తం తన భాగస్వామి అయిన శ్రీధర్ యొక్క కోరిక మేరకు తన సేవింగ్స్ అకౌంట్ అయిన బ్యాంకు ఆఫ్ మహారాష్ట్ర, సర్పవరం బ్రాంచి మరియు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గైగోలుపాడు బ్రాంచ్ యొక్క చెక్కులను మరియు ఖాళీ ప్రామిసరీ నోట్లను సరుకు తెచ్చే వారికి హామీ ఇవ్వడానికి ఇచ్చియున్నారు. తదుపరి 2016 తర్వాత సదరు శ్రీధర్ వ్యాపారంలో పెట్టిన డబ్బును వ్యసనాలకు అలవాటు బడి సొంతానికి ఖర్చు చేయుచున్నాడు అని తెలిసి నా క్లయింట్ అతనితో వ్యాపార లావాదేవీలను ఆపివేసినారు. దీనిపై కక్షకట్టిన సదరు శ్రీధర్ నా క్లయింటును 2013 నుండి 2016 మధ్యలో తను సంతకాలు చేసిన ప్రామిసరీ నోట్లు మరియు చెక్కులను బయట కొంతమంది వ్యక్తులకు తక్కువ డబ్బులకు అమ్మివేసినట్లుగా తెలియవచ్చినది.

దరిమిలా నా క్లయింటు కొంతమంది బయట వ్యక్తులు ఎటువంటి లావాదేవీలు లేకుండనున్నా ఇదివరలోనే కాకినాడ కోర్టులలో కేసులు వేసియున్నారు. ఇది తెలిసి నా క్లయింటు సదరు శ్రీధర్‌పై పెద్దల్లో తగువు చేయగా పెద్దలు పిలిచి అతనిని మందలించినారు. దానిపై ఇంకనూ కక్ష కట్టిన సదరు శ్రీధర్ నా క్లయింటుపై పగతీర్చుకునే ఉద్దేశంతో తనవద్ద ఉన్న మిగులు చెక్కులను మరియు ప్రామిసరీ నోట్లును వేరే వ్యక్తుల ద్వారా బ్యాంకుల్లో ప్రెజెంట్ చేయించి నా క్లయింట్‌పై కేసులు వేయుటకు ప్రయత్నించుచున్నాడు అని తెలియవచ్చినది.

కావున నా క్లయింటుకు సంబంధించిన తన బ్యాంకు సేవింగ్స్ అకౌంట్స్‌లో ఉన్న అనగా బ్యాంకు ఆఫ్ మహారాష్ట్ర, సర్పవరం బ్రాంచ్ మరియు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గైగోలుపాడు బ్రాంచ్‌లకు చెందిన చెక్కులు మరియు ఖాళీ ప్రామిసరీ నోట్లు ఎవరైనను ఉపయోగించి నోటీసులు ఇచ్చిన, కేసులు వేసిన అవి నా క్లయింటును బైండు చేయజాలవని మరియు నా క్లయింటు తీసుకునే సివిల్ మరియు క్రిమినల్ చర్యలకు పూర్తి బాధ్యత వహించెదరని ఇందుమూలంగా తెలియజేయడమైనది. అకౌంట్ వివరములు ఈ క్రింది విధముగా తెలియజేయడమైనది.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (SBI) గైగోలుపాడు బ్రాంచ్, అకౌంట్ నెం.30437805508 మరియు బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, సర్పవరం బ్రాంచ్, అకౌంట్ నెం.60127567707.

S. ముర్తుజ, అడ్వకేట్

కాకినాడ, సెల్: 9652538888

క్రైం వార్తలు

వ్యభిచారం కేసులో నలుగురు అరెస్ట్

ప్రజాశక్తి - రామచంద్రపురం

పట్టణ శివారు చోడవరం బై పాస్ రోడ్డులోని ఆర్ ఆర్ గ్రాండ్ హోటల్‌లో వ్యభిచారం నిర్వహిస్తున్న సమాచారంతో దాడి చేసి హోటల్ యజమానితో సహా నలుగురిని అరెస్ట్ చేశామని సిఐ దొరరాజు తెలిపారు. చికురుమిల్లి మహాలక్ష్మి ప్రసాద్, నందిక శివశంకర్ ప్రసాద్, తెనాలి శివ దుర్గ, ముత్యాల సాయి వెంకట్ లపై కేసునమోదు చేశామని వివరించారు. దీనిలో బాధిత మహిళలకు కౌన్సిలింగ్ ఇచ్చినట్లు తెలిపారు. ఈ దాడుల్లో ఎస్ఐ.సురేష్ బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థిని ఆత్మహత్యాయత్నం

ప్రజాశక్తి - మామిడికుదురు

పాశర్లపూడి బ్రిడ్జిపై నుంచి గోదావరిలోకి దూకి ఓ విద్యార్థిని మంగళవారం ఆత్మహత్యా యత్నానికి ప్రయత్నించింది. ఆమెను సానిక మత్స్యకారుల గమనించి సురక్షతంగా ఒడ్డుకు చేర్చారు.పెదపట్నం గ్రామానికి చెందిన బీటెక్ ఫైనల్ ఇయర్ విద్యార్థినిగా గుర్తించారు. అనంతరం ఆ యువతని చికిత్స నిమిత్తం రాజోలు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. నగరం ఎస్ఐ పి.సురేష్ విచారణ చేపట్టారు.

అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తిపై కేసు నమోదు

ప్రజాశక్తి - ఆత్రేయపురం

ఒక వివాహిత మహిళ పట్ల అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. మండలంలోని ర్యాలీ గ్రామం ఎస్‌సి పేటకు చెందిన పల్లేటి శ్రీదేవి భర్త మృతి చెందడంతో కొడుకు వద్ద ఉంటుంది. ఇంటి ఎదురుగా ఉంటున్న పల్లెటి ఆశీర్వాదం ఈనెల 28వ తేదీ అర్ధరాత్రి శ్రీదేవి, స్నానం చేస్తున్న సమయంలో ఆశీర్వాదం ఆమె పట్ల అసభ్యంగా ప్రవర్తించగా ఆమె కేకలు వేయడంతో అక్కడ నుంచి పరారయ్యాడు. దీనిపై శ్రీదేవి పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీనిపై మంగళవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు ఎస్ఐ ఎస్.శ్రీనివాస్ తెలిపారు.

నాటుసారా, మద్యం ధ్వంసం

ప్రజాశక్తి - దేవరపల్లి

మండల ఎస్ఇబి స్టేషన్ పరిధిలో వివిధ కేసుల్లో సీజ్ చేసిన 230 లీటర్ల నాటు సారా, 106 లీటర్ల మద్యంను మంగళవారం ధ్వంసం చేశారు. అసిస్టెంట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్, మధ్యవర్తుల సమక్షంలో ధ్వంసం చేశారు. అలాగే 2 ద్విచక్ర వాహనాలను వేలం వేశారు. ఈ కార్యక్రమం లో సిఐ కెవి.స్వామి, ఎస్ఐ పి.సుధీర్, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు హీరో వైష్ణవ తేజ్ ప్రచారం

ప్రజాశక్తి - యు. కొత్తపల్లి

మండలంలోని ఉప్పాడలో చిత్రీకరించిన ఉప్పెన చిత్రం హీరో వైష్ణవ తేజ్ నేడు జనసేన పార్టీ ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నట్లు జనసేన రాష్ట్ర ఉపాధ్యక్షులు మహేందర్ రెడ్డి తెలిపారు. మంగళవారం సురక్ష ప్యాలస్ కళ్యాణ మండపంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. పవన్ కళ్యాణ్ గెలుపు కోసం సినీహీరో వైష్ణవి తేజ్ బుధవారం మధ్యాహ్నం మూడు గంటలకు నవకొండవరం మీదుగా కొండవరం, ఇసుకపల్లి సెంటర్, పాత ఇసుకపల్లి, నాగులపల్లి, రమణక్కపేట, రామరాగపురం, కోనపాపేట, శ్రీరాంపురం, మూలపేట, రామన్నపాలెం, ఉప్పాడ, కొత్తపల్లి మీదుగా రోడ్డు షో నిర్వహిస్తారని తెలిపారు. ఈ రోడ్డు షోలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమా నులు భారీ సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. అలాగే 2వ తేదీన సురక్ష ప్యాలెస్‌లో భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై నాగేంద్రబాబు సమీక్షా సమావేశాన్ని నిర్వహిస్తారని వెల్లడించారు. ఈ సమావేశంలో కూటమి నాయకులు జ్యోతుల శ్రీనివాస్, తెలగంశెట్టి వెంకటేశ్వరరావు, మొరాలశెట్టి సునీల్, కంబాల దాసు, అనిశెట్టి సత్యానంద రెడ్డి, గుండా అప్పారావు, గవర నాగేశ్వరరావు, ఆర్ దొరబాబు పాల్గొన్నారు

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఒ ఉషారాణి

బ్యాంకు ఖాతాల్లోకి పింఛన్ల సొమ్ము

ప్రజాశక్తి - పెద్దాపురం

మండల పరిధిలోని 23 గ్రామాలకు చెందిన వారిలో 8608 మందికి బ్యాంకు ఖాతాలు ఉన్నాయని, పింఛనుదారులకు నేరుగా పింఛన్ సొమ్మును వారి ఖాతాల్లో ఒకటవ తేదీన సొమ్ము జమ అవుతుందని ఎంపిడిఒ జి.ఉషారాణి తెలిపారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఇఒపిఆర్‌డి కె.రాజశేఖర్ అధ్యక్షతన పంచాయతీ కార్యదర్శులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అనారోగ్యంతో ఉన్న, నడవలేని స్థితిలో ఉన్న, బ్యాంకు ఖాతాలు లేని 3328 మంది పింఛనుదారులకు ఈనెల 2వ తేదీన సచివాలయ సిబ్బంది వారి ఇళ్లకు వెళ్లి పింఛన్ల సొమ్ము అందజేస్తారన్నారు. పంచాయితీల కార్యదర్శులు పూర్తిస్థాయిలో దృష్టి సారించి పింఛన్ల పంపిణీ ప్రక్రియను సమర్ధవంతంగా నిర్వహించాలన్నారు. సాంకేతిక లోపంతో ఎక్కడైనా పింఛన్లు పంపిణీ ఆలస్యం అయితే మరో రెండు రోజుల్లో పింఛన్ల పంపిణీ పూర్తి చేయాలన్నారు.

చంద్రంపాలెంలో చిక్కాల ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి - సామర్లకోట

మండలంలోని చంద్రంపాలెం గ్రామంలో మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు ఎన్నికల ప్రచారన్ని చేపట్టారు. టిడిపి పెద్దాపురం నియోజక వర్గ అభ్యర్థి నిమ్మకాయల చినరాజప్పకు మద్దతుగా ఎంఎల్ఎ తనయుడు నిమ్మకాయల రంగనాగ్‌తో కలసి ఎన్నికల ప్రచారన్ని చేపట్టారు. టిడిపి మండల అధ్యక్షులు తోటకూర శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఇంటింటా ప్రచారంలో చిక్కాల ప్రజలను కలిసి వైసిపి ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు. రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి సిట్టింగ్ ఎంఎల్ఎ చినరాజప్పను అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఓటర్లకు కరపత్రాలను అందిస్తున్న చిక్కాల

ఓటర్లతో మాట్లాడుతున్న నాగబాబు సతీమణి పద్మజా

నాగబాబు సతీమణి పద్మజ ప్రచారం

ప్రజాశక్తి - పిఠాపురం

మండలంలోని కుమారపురం గ్రామంలో జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగబాబు సతీమణి పద్మజా రోడ్డు షో, ప్రచారం నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ఓటర్లను అభ్యర్థించారు. రాబోయే ఎన్నికల్లో కూటమి బలపర్చిన జనసేన పార్టీ అభ్యర్థి పవన్ కళ్యాణ్, కాకినాడ ఎంపీ అభ్యర్థి ఉదయ్ శ్రీనివాస్‌కి గాజు గ్లాసుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

జోరుగా కాంగ్రెస్ అభ్యర్థి ప్రచారం

ప్రజాశక్తి - జగ్గంపేట

మండలంలోని గుర్రప్పాలెం, గొల్లలగుంట గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ జగ్గంపేట నియోజకవర్గ అభ్యర్థి మరోతి శివ గణేష్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఇంటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన హామీలను ఆయన వివరించారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ రెండు లక్షల రైతు రుణమాఫీ, ఉపాధి హామీ కూలీలకు కనీస వేతనం రూ.400, ఐదు లక్షలతో పేదలకు గృహ నిర్మాణం, వృద్ధులకు పెన్షన్ రూ.4000, వికలాంగులకు రూ.6000 మరియు రాష్ట్రానికి ప్రత్యేక హోదా, రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీని ప్రజలందరూ ఆదరించాలని, కాంగ్రెస్ పార్టీతోనే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని అన్నారు. మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో కాకినాడ ఎంపీగా కేంద్ర మాజీ మంత్రి మల్లిపూడి మంగపతి పల్లంరాజుకి, జగ్గంపేట అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు హస్తం గుర్తుపై తమ అమూల్యమైన ఓటు ముద్రను వేసి అఖండమైన మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ వత్సవాయి సత్యనారాయణరాజు, డాక్టర్ నక్క సత్యనారాయణ, చంద్రమౌళి వెంకట రత్నం, కాటే జయ, అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఓటర్లకు కరపత్రాలను అందిస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి శివగణేష్

కూటమి విజయాన్ని ఎవరూ ఆపలేదు

ప్రజాశక్తి - కోటనందూరు

కూటమి విజయాన్ని ఏ శక్తి ఆపలేదని జనసేన పార్టీ కాకినాడ ఎంపీ అభ్యర్థి తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం తుని మండలం టి.తిమ్మాపురంలో టిడిపి, జనసేన ఉమ్మడి ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి తుని నియోజకవర్గ అభ్యర్థి యనమల దివ్య, జనసేన కాకినాడ ఎంపీ అభ్యర్థి తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ పాల్గొన్నారు. తొలుతగా పట్టణంలో వారు రోడ్డు షో నిర్వహించారు..ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. అనంతరం ఆత్మీయ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కూటమి బలపర్చిన ప్రతీ ఒక్క అభ్యర్థి విజయం సాధించడం ఖాయమన్నారు. కాకినాడ పార్లమెంట్ నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివీద్ధి పరచడంతోపాటు నిరుద్యోగ యువతకు ఉపాధి మార్గాలు చూపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో యనమల రాజేష్, చోడిశెట్టి గణేష్, కొయ్య శ్రీను, ఎస్ ఎల్ రాజు, చింతంనీడి అబ్బాయి, ఇతర నాయకులు పాల్గొన్నారు.

ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్

Format C-7

(For Political parties to publish in the newspapers, social media platforms & website of the party) information regarding individuals with pending criminal cases, who have been selected as candidates, along with the reasons for such selection, as also as to why other individuals without criminal entecedents could not be selected as candidates.

(As per the Commission's directions issued in pursuanceof the Order dated 13-02-2020 of the Hon'ble Supreme Court in Contempt petition C) no. 2192 of 2018 in WP (C) no. 536 of 2011)

Name of Political Party : **Telugudesam Party**
* Name of the Election : **Andhra Pradesh Legislative Assembly**
Name of State/UT : **Andhra Pradesh**
(1) Name of the Constituency : **Mummidivaram**
Name of the candidate : **Datla Subbaraju**

Sl. No.		
1.	**Criminal antecedents**	
	a. Nature of the offences	Sec. 143, 342, 353, R/W 34 IPC (1) (a) (1) Rastharoko on National High way by causing inconvenience to public and government Employees while Discharging their lawful duties (2) Sec-3 and of AP Gaming Act (Found in Gaming House)
	b. Case No.	65/2011, I.Polavaram PS, 11/23, I.Polavaram
	c. Name of the Court :	Hon'ble, JFCM Court, Mummidivaram
	d. Whether charges have been framed or not	No
	e. Date of conviction, if any	Nil
	f. Details of punishment undergone, if any	Nil
	g. Any other information required to be given	Nil
2.	The reasons for the selection of the candidate, Selection shall be with reference to the qualifications, achievments and merit of the candidate and not mere "winnability" at the polls (not more than 100 words)	The Choosen Candiates is worked as member of Andhra Pradesh legislative Assembly from 2014 to 2019 from Mummidivaram Constituency, as well as Social worker, Highly Reputed Person in all Political Circles.
3.	Reasons as to why other individuals without criminal antecedents could not be selected as candidates (not more than 100 words)	Being an active party worker with the acceptability of all party cadre persons and bridge between being available for mitigating all requirements of the party cadre. Bold and Dynamically acceptable for all, resolves any difficulty situation with his time sense. A Bold and Dynamic leader capable of reaching public.

(2) name of the Constituency : **43 Mummidivaram**
Name of the Candidate : **Datla Subbaraju** and so on

In the case of election to Council of States or States or election to Legislative, Council by MLAs, mention the election concemed in place of name of Constituency. Signature of Office bearer of the Political Party Name and designation **Telugudesam Party** State Party President.

Note:
(1) Political parties (at the Central and State election level) shall upload on their website detailed information regarding individuals with pending criminal cases (including the nature of the offences, and relevant particulars such as whether charges have been framed, the concerned Court, the case number etc.) who have been selected as candidates, along with the reasons for such selection, as also as to why other individuals without criminal antecedents could not be selected as candidates.
(2) The reasons as to selection shall be with reference to the qualifications, achievements and ment of the candidate concerned, and not mere "winnability" at the polls.
(3) This information shall also be published in:
(a) One local vernacular newspaper and one national newspaper.
(b) On the official social media platforms of the political party, including Facebook & Twitter.
(4) The matter in newspapers also be published in font size of at least 12.
(5) The above information shall be published State wise for each State/ UT.
(6) These details shall be published within 48 hours of the selection of the candidate or not less than two weeks before the first date for filling of nominations, whichever is earlier.
(7) The political party concerned shall then submit a report of compliance in Format C-8 with-the Election Commission within 72 hours of the selection of the said candidate.

30 కుటుంబాలు టిడిపిలో చేరిక

ప్రజాశక్తి-ఆత్రేయపురం

నార్కెడిమిల్లి గ్రామంలో సుమారు 30 కుటుంబాలు వైసిపిని వీడి మంగళవారం టిడిపిలో చేరారు. వీరికి కూటమి బలపరిచిన కొత్తపేట నియోజకవర్గ టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి బండారు సత్యానందరావు కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సత్యానందరావు మాట్లాడుతూ కూటమిపైనా, నాపైన నమ్మకంతో పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ తగిన గుర్తింపు ఇస్తామని హామీ ఇచ్చారు.

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ముమ్మర ప్రచారం

ప్రజాశక్తి-యంత్రాంగం

జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఆదివారం ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

తాళ్లపూడి ఎపికి ప్రత్యేక హోదాతో పాటు అన్ని రంగాల్లోనూ అభివృద్ధి సాధించాలంటే కేంద్రంలోనూ రాష్ట్రంలోనూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయవలసిన అవసరం ఉందని కొవ్వూరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అరిగెల అరుణకుమారి అన్నారు. ప్రచారంలో భాగంగా ఈమె మంగళవారం రావూరుపాడు గ్రామంలో ఇంటింటా తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ పథకాలను ప్రజలకు వివరిస్తూ హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ప్రచారంలో ఈమె వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు. **కడియం** ఇంటింటికీ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా రూరల్ కాంగ్రెస్ అభ్యర్థి బాలేపల్లి మురళీధర్ మంగళవారం జేగురుపాడులో ప్రచారం ర్వహించారు.ఇంటింటికీ తిరిగి కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన మ్యానిఫెస్టోను ఓటర్లకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రాగానే రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేస్తామని, గిట్టుబాటు ధర కల్పించి మద్దత్తు గా నిలుస్తున్నామన్నారు. మే 13న జరగబోయే ఎన్నికల్లో ఎంపీ మరియు ఎంఎల్ఎ రెండూ ఓట్లను హస్తం గుర్తుపై వేసి మమ్మల్ని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉలిసెట్టి సత్తిబాబు, మండా రాజు, వెంకటరమణ, శ్రీనివాసు, బండారు వెంకన్న, ఫణితేజ, సత్యనారాయణ రాజు మరియ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

రావూరుపాడులో ఎన్నికల ప్రచారం చేస్తున్న అరుణకుమారి

మేడే శుభాకాంక్షలతో...
కార్మికులు తమ హక్కుల కోసం రక్తం చిందించి...
పోరాడి సాధించిన రోజు... మేడే శుభాకాంక్షలు
అడబాల రత్న ప్రసాదరావు
జిల్లా వాకర్స్ సంఘం గవర్నర్
రమణయ్యపేట, కాకినాడ

మేడే శుభాకాంక్షలు...
కార్మికులు తమ హక్కుల కోసం రక్తం చిందించి...
పోరాడి సాధించిన రోజు... మేడే శుభాకాంక్షలు
ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ UTF
ఆంధ్రప్రదేశ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్
కరప, కరప మండలం, కాకినాడ జిల్లా
వెలుగుబంట్ల శ్రీనివాసరావు, అధ్యక్షులు
పేపకాయల రాజాబాబు, జిల్లా ఆడిట్ కన్వీనర్
కుడిపూడి వెంకటరమణ, ప్రధాన కార్యదర్శి

శ్రీలక్ష్మి గణపతి బ్రిక్స్ అసోషియేషన్
చొప్పెల్ల, ఆలమూరు మండలం

కార్మిక సోదరులకు మేడే శుభాకాంక్షలతో..,
శ్రమజీవే జగతికి మూలం చెమటోడ్చక జరగదు కాలం...
రేపన్నది మనదే నేస్తం, శ్రమ శక్తికి విశ్వసమస్తం...
తోరాటి రాంబాబు, అధ్యక్షులు
సఖుమల్ల ఆదిపట్టాభిరామన్న (రాముడు), కార్యదర్శి

మేడే శుభాకాంక్షలతో...
ఉండ్రాజవరం మండల స్థాయి అధికారులు
తూర్పుగోదావరి జిల్లా
కె.నవీన్‌కుమార్, తహాశీల్దార్
కె.నరేంద్ర రెడ్డి, ఎంపీడీవో
వి.అప్పలరాజు, ఎస్.ఐ.,
ఎం.విశ్వాసరావు, వ్యవసాయ అధికారి
ఎం.విక్టర్‌బాబు, హౌసింగ్ ఏఈ
సిహెచ్.సక్సేనారాజు, ఎంఈఓ-1
డి.శారద జ్యోత్న, ఎంఈఓ-2
మరియు మండల కార్యాలయాల అధికారులు

మేడే శుభాకాంక్షలతో...
కార్మికులంతా ఒక్కటై తమ శక్తేమిటో ప్రపంచానికి చాటి చెప్పిన రోజు "మేడే".
ఈ మేడే సాక్షిగా సాధించుకున్న చట్టాల అమలుకు, హక్కుల సాధనకు,
సమస్యల పరిష్కారానికి కార్మికులంతా ఒక్కటై నినదిద్దాం.. కార్మికులారా ఏకంకండి...

గోపాలపురం సివిల్ సప్లై హమాలీల యూనియన్
(సిఐటియు అనుబంధం) గోపాలపురం, తూ॥గో॥జిల్లా

టిడిపి ఎంపీ, ఎంఎల్ఎ అభ్యర్థుల ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-రామచంద్రపురం

నియోజకవర్గం లో టిడిపి ఎంపీ అభ్యర్థి గంటి హరీష్ మాధుర్, ఎంఎల్ఎ అభ్యర్థి వాసంశెట్టి సుభాష్ మంగళవారం ఉమ్మడిగా ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. కె.గంగవరం మండలం భట్లపాలిక , మసకపల్లి, త్సర్లపూడిలో అభ్యర్థులు మంగళవారం ప్రచారం నిర్వహించారు. వారి వెంట మాజీ సర్పంచ్ పర్తంశెట్టి శ్రీని వాసరావు, రవ్వ భూషణం, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

బ్రాహ్మణగూడెంలో టిడిపి ఇంటింటా..

చాగల్లు బ్రాహ్మణగూడెం గ్రామంలో గారపాటి బాబురావు ఇంటి వద్ద నుండి టిడిపి ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. సూపర్ సిక్స్ పథకాలు వివరిస్తూ ఎన్నికల ప్రచారకార్యక్రమంలో పాల్గొన్న కూటమి బలపరిచిన కొవ్వూరు నియోజకవర్గ టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి ముప్పిడి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు ఆళ్ల హరిబాబు కరుటూరు సతీష్ గారపాటి బాబురావు తదితరులు పాల్గొన్నారు.

తోట కుటుంబం ప్రచారం

గోకవరం మండలంలో అచ్చయ్యపేట, హై స్కూల్ వీధి, కుమ్మరిపేట, కోరాడ వారి వీధి, వాకాడ వారి వీధి, తుమ్మల వారి వీధి, రామాలయం వీధిలో తోట నరసింహం కుమార్తె ప్రసున్న, కోడలు తోట శ్రీనిధి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉసులుమర్రులో దుర్గేష్..

పెరవలి మండలం ఉసులుమర్రు కాకరపర్రు గ్రామాల్లో కూటమి బలపరిచిన నిడదవోలు నియోజకవర్గం జనసేన పార్టీ ఎంఎల్ఎ అభ్యర్థి కందుల దుర్గేష్, నియోజవర టిడిపి ఇంచార్జ్, మాజీ ఎంఎల్ఎ బూరుగుపల్లి శేషారావు తదితరులు మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు గాజు గ్లాస్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు **ఉండ్రాజవరం:** కూటమి బలపరిచిన నిడదవోలు నియోజకవర్గం జనసేన పార్టీ ఎంఎల్ఎ అభ్యర్థి కందుల దుర్గేష్ కుమార్తె రంగప్రియ, సోదరి పోతుల రేవతి మంగళవారం సూర్యారావు పాలెం లో ఇంటింటా తిరుగుతూ ఎన్నికల ప్రచారంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఉండ్రాజవరం ఎంపిటిసి సభ్యురాలు వీరమళ్ళ వరలక్ష్మి, రెండు పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

సూపర్ సిక్స్ పథకాలపై దాట్ల ..

ఐ.పోలవరం కూటమి బలపరిచిన ముమ్మిడివరం నియోజకవర్గ టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి దాట్ల సుబ్బరాజుటిడిపి అధినేత చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ఎన్నికల ప్రచారంలో భాగంగా ఓటర్లకు వివరించారు. మంగళవారం కేశనకుర్రు గ్రామ పంచాయితీ పరిధిలో ఉన్న అనేక గ్రామాల్లో ఆయన పర్యటించారు. ప్రతి ఇంటికీ తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం దాట్ల సుబ్బరాజు మాట్లాడుతూ ప్రజలు రాష్ట్ర భవిష్యత్తు కోసం టిడిపికి ఓటు వేయాలని అన్నారు. త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో అమలాపురం నియోజకవర్గం ఎంపీ అభ్యర్థి గంటి హరీష్ మాధుర్, నన్ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రాయపురెడ్డి నీలకంఠేశ్వర రావు, యానాం ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్, సాగి సూరిబాబు రాజు, చోడిశెట్టి బ్రహ్మ నందం, కోళ్ల వీరభద్రరావు, బీర సత్యకుమారి, దాసరి జగదీశ్వరి, సాకా సీతాదేవి, చిలువూరి సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో బండారు..

ఆలమూరు కూటమి బలపరిచిన కొత్తపేట నియోజకవర్గ టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి బండారు సత్యానందరావు ఆలమూరుతో పాటు చింతలూరు, సూర్యారావుపేట, సందిపూడి, పినపళ్ల, పెద్దపల్ల, పెనికేరు, నవాబుపేట, కలువచర్ల గ్రామాల్లో టిడిపి, జనసేన, బిజెపి నాయకులతో కలిసి వారు మంగళవారం విస్తతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. తనతో పాటుగా ఎంపిగా గంటి హరీష్ మాధుర్ ను గెలిపించాలని కోరారు. సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులతో పాటు ఉమ్మడి పార్టీల నేతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

బొబ్బర్లంకలో జగ్గిరెడ్డి ప్రచారం

ప్రజాశక్తి-ఆత్రేయపురం

నియోజకవర్గ వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థి చిర్ల జగ్గిరెడ్డి బొబ్బర్లంక గ్రామంలో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని ప్రతి ఇంటికీ వెళ్లి వైసిపి ప్రభుత్వంలో సిఎం జగన్ సారథ్యంలో అర్హత ఉన్న ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందించామన్నారు. వచ్చే ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుపై మీ రెండు ఓట్లు వేసి ఎంపిగా రాపాక వరప్రసాద్ ని, మరలా ఎంఎల్ఎగా నన్ను గెలిపించాలని ఓటర్లను జగ్గిరెడ్డి అభ్యర్థించారు.

అర్తమూరులో తోట..

మండపేట అర్తమూరు గ్రామంలో మండపేట వైసిపి అభ్యర్థి తోట త్రిమూర్తులు మంగళవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. తోట మాట్లాడుతూ తన రాజకీయ జీవితంలో ఉదయం 8 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు నిత్యం ప్రజలతో ఉండి వారి సమస్యలను పరిష్కరించానని అన్నారు. సర్పంచ్ గొలుగూరి అన్నపూర్ణ, విజయ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల ప్రచారంలో చిర్ల జయరాం రెడ్డి, గొలుగూరి సందీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మురమళ్లలో వైసిపి అభ్యర్థి పొన్నాడ ..

ఐ.పోలవరం వైసిపి.ముమ్మిడివరం నియోజవర్గ అభ్యర్థి పొన్నాడ వెంకట సతీష్ కుమార్, పితాని బాల కృష్ణ తదితర నాయకులు కలిసి మురమళ్ల గ్రామ పంచాయతీపరిధిలో ఉన్న గ్రామాల్లో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. అనంతరం ఇంటింటా కరపత్రాలను అందించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పిన్నమరాజు వెంకట పతిరాజు, జెడ్పిటిసి సభ్యులు ముదునూరి సతీష్ రాజు, రేవు అప్పారావు, పిన్నమరాజు సత్యనారాయరాజు, కాలే రాజబాబు, పి.వాసురాజు, సుంకర నాగబాబు తదితరు పాల్గొన్నారు.

కడియంలో మంత్రి వేణు ..

కడియం వైసిపి రాష్ట్ర కార్యదర్శి గిరజాల బాబు, మాజీ ఎంపీ గిరిజాలవెంకట స్వామి నాయుడుల ఆధ్వర్యంలో కడియం గ్రామంలో మంగళవారం రాష్ట్ర మంత్రి, రూరల్ వైసిపి అభ్యర్థి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అధికారంలోకి వచ్చిన తొలినాళ్ల నుంచే రాష్ట్రాభివద్ధి, ప్రజల బాగు కోసం సంక్షేమ పథకాలు అమలు చేసిన వ్యక్తి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని మంత్రి వేణు,రాజమహేంద్రవరం పార్లమెంట్ అభ్యర్థి గూడూరి శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైసిపి అధ్యక్షుడు యాదల సతీష్ చంద్ర స్టాలిన్, జెసిఎస్ కన్వీనర్ తాడాల చక్రవర్తి, కొండపల్లి పట్టియ్య, తోకల శ్రీనివాస్, శాక పట్టాభి, దాసరి శేషగిరి,భీమిరెడ్డి నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

వైసిపి శ్రేణులతో ఎంఎల్ఎ జక్కంపూడి సమావేశం

రాజానగరం మండలంలో చక్రద్వారబంధం గ్రామంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో వైసిపి ఎంఎల్ఎ క్కంపూడి, రాజమహేంద్రవరం పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ గూడూరు శ్రీనివాస్ మంగళవారం సమావేశం నిర్వహించారు. అనంతరం హౌసింగ్ బోర్డు, పాతతుంగపాడు, కొత్తతుంగపాడు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఎంఎల్ఎ జక్కంపూడి మాట్లాడుతూ సిఎం జగన్ సంక్షేమ పథకాలు ప్రతి ఇంటింటికి అందించామన్నారు. ప్రతి కార్యకర్త, నాయకుడు పార్టీ విజయం కోసం కషి చేయాలని పిలుపునిచ్చారు. దివాన్ చెరువు సొసైటీ అధ్యక్షుడు గంగిశెట్టి సోమేశ్వరావు, మండల సర్పంచ్ సమాఖ్య అధ్యక్షుడు కోలపాటి వెంకన్న, అనదాసు సాయిరాం, ఫరిజిల్లిపేట మాజీ సర్పంచ్ ఉండమట్ల రాజబాబు, వేమగిరి కృష్ణ, తోటకూర నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

కానూరు పంచాయతీలో వైసిపి ఎన్నికల ప్రచారం

పెరవలి మండలం కానూరు గ్రామపంచాయతీ ఏడవ వార్డులో వైసిపినాయకులు ఎన్నికల ప్రచారం చేస్తున్నట్టు గ్రామ సర్పంచ్ భావన మధు పూర్ణచంద్ తెలిపారు కార్యక్రమంలో ఎస్‌టి సెల్ అధ్యక్షుడు దేవర శ్రీను, వైసిపి నాయకులు మిలిమి శ్రీను, గంగాధర్ త్రివేణి, రాజేష్ రాంబాబ తదితరులు పాల్గొన్నారు

సమర్థవంతంగా ఎన్నికల విధులు

ప్రజాశక్తి - కాకినాడ

రానున్న ఎన్నికలను సమర్థవంతంగా, సజావుగా నిర్వహించడంలో విధుల్లో ఉన్న సిబ్బంది పాత్ర అత్యంత కీలకమని కాకినాడ అర్బన్ ఆర్ఒ జె..వెంకటరావు తెలిపారు. మంగళవారం స్థానిక పిఆర్ ప్రభుత్వ కళాశాల ఆవరణలో ఒపిఒలకు ఎన్నికల విధులపై ఒకరోజు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఎన్నికల విధుల్లో తీసుకోవలసిన జాగ్రత్తలు, ఇవిఎం, వివి ప్యాట్ల నిర్వహణ సహా వివిధ అంశాలపై మాస్టర్ ట్రైనర్లు శిక్షణ ఇచ్చారు. ఎన్నికలకు ముందు రోజు, ఎన్నిక జరిగే రోజున తీసుకోవలసిన జాగ్రత్తలు, ఇతర అంశాలపై ఒపిఒలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆర్ఒ వెంకటరావు మాట్లాడుతూ విధి నిర్వహణలో ఉన్న సిబ్బంది పారదర్శకంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఎటువంటి లోటుపాట్లకు ఆస్కారం లేకుండా విధులు నిర్వర్తించి ఎన్నికలు సజావుగా నిర్వహించడంలో క్రియాశీలకంగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ గుంటూరు శేఖర్, ఇతర ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఆర్ఒ వెంకటరావు

ప్రత్యేక హోదాపై నాయకులను నిలదీయండి

ప్రజాశక్తి - పెద్దాపురం, సామర్లకోట

ఓట్లు అడగడానికి వచ్చే నాయకులను రాష్ట్రానికి ప్రత్యేక హోదాపై నిలదీయాలని రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు పిలుపు నిచ్చారు. ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రజా చైతన్య యాత్ర రథం మంగళవారం పెద్దాపురం, సామర్లకోట మండలాల్లోని పలుగ్రామాల్లో సాగింది. ఈ సందర్భంగా వీరాంజనేయులు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న ఎన్‌డిఎ ప్రభుత్వం జాతి సంపదను అంబానీ, ఆదానీ వంటి బడా కార్పొరేట్‌లకు దోచిపెడుతుం దన్నారు. ప్రతిపక్ష పార్టీలపై సిబిఐ, ఇడి, ఐటీ వంటి సంస్థలను ఉపయోగించి భయానక వాతావరణాన్ని సృష్టిస్తుందన్నారు. అధికారంలో ఉన్న జగన్మోహన్ రెడ్డి, ప్రతిపక్షంలో ఉన్న చంద్రబాబు కేసులకు భయపడి రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టి మోడీ చేతిలో కీలుబొమ్మలుగా మారారన్నారు. మరోపక్క ధరలు విపరీతంగా పెరిగిపోయాయని, నిరు ద్యోగ సమస్య విలయతాండవం చేస్తుందన్నారు. ఈ ఎన్నికల్లో ఓట్లు అడగడానికి వచ్చే నాయకులను ప్రజా సమస్యలపై నిలదీయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు వల్లూరి రాజబాబు, నెల బాలుడు, మల్బార్, కుంచే అంజిబాబు, బి.గంగా, కడితే సతీష్, దేశెట్టి సురేష్, డాన్ శ్రీను, రాకేష్, రామన్న, అరుంధతి, రాజేశ్వరి, నిషా, ఏసు, నారాయణ, బోసయ్య పాల్గొన్నారు.

సభలో మాట్లాడుతున్న కర్నాకుల వీరాంజనేయులు

వైసిపి అభ్యర్థుల గెలుపునకు కృషి

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

రాబోయే ఎన్నికల్లో వైసిపి అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలని ఎంపిపి ఆనాల సుదర్శన్, జడ్‌పిటిసి సభ్యులు గుబ్బల తులసికుమార్, వైసిపి నాయకులు రావు చిన్నారావు అన్నారు. మంగళవారం స్థానికంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. ప్రస్తుతం అమలు చేస్తున్న పథకాలను అమలు చేయడంతోపాటు వృద్ధాప్య పెన్షన్ రూ.3500లకు రెండు విడతలుగా పెంపుదల చేయనున్నారని తెలిపారు. అమ్మఒడి రూ.17వేలతోపాటు మరిన్ని పథకాలను పెంచి అమలు చేస్తామని సిఎం జగన్మోహన్ రెడ్డి మేనిఫెస్టో ద్వారా ప్రకటించారని అన్నారు. కావున రాబోయే ఎన్నికల్లో వైసిపి అభ్యర్థులను గెలిపించాలని వారు ప్రజలను కోరారు. ఈ సమావేశంలో నాయకులు ఉమ్మిడి జాన్, నక్క మణికంఠ, గింజల శ్రీను, వెంగల సుబ్బారావు, బడే విజయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ట్రస్ట్ బోర్డు మాజీ సభ్యులు టిడిపిలో చేరిక

ప్రజాశక్తి - సామర్లకోట

సామర్లకోట భీమేశ్వర ఆలయ ట్రస్ట్ బోర్డు మాజీ సభ్యులు మహంకాళి వెంకట గణేష్, గండి వీరేంద్ర టిడిపిలో చేరారు. స్థానిక టిడిపి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వారు వైసిపికి రాజీనామాలు చేసి తమ అనుచరవర్గంతో టిడిపిలో చేరారు. వీరికి సిట్టింగ్ ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో ఇప్పటికే పనిచేస్తున్న సీనియర్లు కొత్తగా వచ్చినవారిని కలుపుకుని రాబోయే ఎన్నికల్లో టిడిపి గెలుపు కోసం కృషి చేయాలని కోరారు.

సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో ప్రచారం

ప్రజాశక్తి - రౌతులపూడి

మండలంలోని శార్లంక, దబ్బాది గ్రామాల్లో జనసేన నాయకులు కరణం సుబ్ర హ్మణ్యం ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. జనసేన కాకినాడ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, టిడిపి ప్రత్తిపాడు నియోజకవర్గ అభ్యర్థి వరుపుల సత్యప్రభను గెలిపించాలని ఇంటింటికీ వెళ్లి మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. రాష్ట్ర అభివృద్ధి కూటమి ద్వారానే సాధ్యమని, వచ్చే ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు ఓటు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్.నాగు, ప్రకృతి సతీష్, సలీం, ప్రసాదు పాల్గొన్నారు.

517 మంది సూక్ష్మ పరిశీలకుల నియామకం

అమలాపురం : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 517 మంది సూక్ష్మ పరిశీలకులను నియమించామని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి హిమాన్షు శుక్లా తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లో సూక్ష్మ పరిశీలకుల ర్యాండమైజేషన్ ప్రక్రియను సాధారణ ఎన్నికల పరిశీలకులు పరదీప్ కుమార్ సమక్షంలో కలెక్టర్ నిర్వఊహించారు. అసెంబ్లీ నియోజకవర్గాలను కేటాయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. జిల్లావ్యాప్తంగా ఒఎన్‌జిసి, గెయిల్, పోస్టల్, ఎల్ఐసి, బ్యాంకులకు చెందిన ఉద్యోగులను సమస్యాత్మక, అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో సూక్ష్మ పరిశీలకులుగా నియమించామన్నారు. రామ చంద్రపురం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 47 పోలింగ్ కేంద్రాలు, ముమ్మిడివరంలో 56 పోలింగ్ కేంద్రాలు, అమలాపురంలో 84 పోలింగ్ కేంద్రాలు, రాజోలులో 68 పోలింగ్ కేంద్రాలు, పి.గన్నవరంలో 52 పోలింగ్ కేంద్రాలు, కొత్తపేటలో 100 పోలింగ్ కేంద్రాలు, మండపేటలో 60 పోలింగ్ కేంద్రాల్లో సూక్ష్మ పరిశీలకులను నియమించామన్నారు.

వైసిపి ఇంటింటా ప్రచారం

సామర్లకోట : మండలంలోని వేట్లపాలెం, పనసపాడు గ్రామాల్లో వైసిపి పెద్దాపురం నియోజకవర్గ అభ్యర్థి దవులూరి దొరబాబు సతీమణి చంద్రకళ, కుమార్తె సార్విక ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. రాబోయే ఎన్నికల్లో వైసిపి అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బొబ్బరాడ సత్తిబాబు, రాష్ట్ర బిసి అయ్యర్క కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ ఆవాల రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

ఆదిత్య ప్రొఫెసర్‌కు డాక్టరేట్

ప్రజాశక్తి - గండేపల్లి

ప్రొ. మాణిక్యాలరావు

నరారంపాలెం ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలకు చెందిన కంప్యూటర్ సైన్స్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ బొల్లు.మాణిక్యాలరావుకు డాక్టరేట్ సాధించారని ఆదిత్య విద్యా సంస్థల వైస్ ఛైర్మన్, ఆదిత్య యూనివర్సిటీ ప్రో-వైస్ ఛాన్సలర్ డాక్టర్ నల్లమిల్లి సతీష్‌రెడ్డి తెలిపారు. ప్రొఫెసర్ ఎం.డి.అలీ హుస్సేన్ గైడెన్స్‌తో మాణిక్యాలరావు సమర్పించిన 'ఆప్టిమైజింగ్ టైప్ టూ డయాబెటిక్ కేర్ లేవేరేజింగ్ ఫైర్ ఫ్లై అల్గోరిథం ఎం.ఎల్. అండ్ ఎఎల్ ఇన్ అర్రహైత్మీయ డిటెక్షన్". అనే థీసిస్ సమర్పించారని తెలిపారు. కెఎల్ యూనివర్సిటీ నుంచి డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ పొందారని చెప్పారు. డాక్టరేట్ సాధించిన మాణిక్యాలరావు క్రమశిక్షణ, నిరంతర కృషి, అకుంఠిత దీక్ష, విజ్ఞానంతో మరింత మందికి మార్గదర్శకంగా నిలవాలని, విద్యార్థులకు చక్కటి మార్గనిర్దేశకత్వం చేస్తూ ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్, ఆదిత్య యూనివర్సిటీ ఛాన్సలర్ డాక్టర్ ఎన్.శేషారెడ్డి, క్యాంపస్ డైరెక్టర్ డాక్టర్ ఎం.శ్రీనివాసరెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ డోలా సంజయ్, విభాగాధిపతి డాక్టర్ జి.సంజీవరావు, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది అభినందలు తెలిపారు.

కండువాలు కప్పుతున్న మాజీ ఎంఎల్‌ఎ వర్మ

టిడిపిలో పలువురి చేరిక

ప్రజాశక్తి - పిఠాపురం

స్థానిక 10, 11 వార్డులకు చెందిన పలువురు మాజీ ఎంఎల్‌ఎ వర్మ ఆధ్వర్యంలో టిడిపిలో చేరారు. వారికి ఆయన కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికార వైసిపి దుర్మార్గపు పాలన నచ్చక పోవడంతో యువత టిడిపిలో చేరుతున్నారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో కూటమి పార్టీల అభ్యర్థుల గెలుపుకు అందరూ కలిసికట్టుగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పిల్లి నూకరాజు, పిల్లి బుజ్జి, అన్నవరం, సత్తిబాబు, మొగ్గా తాతబ్బాయి వియ్యపు రమణరాజు, అల్లవరపు నగేష్, కొండేపూడి సూర్యప్రకాష్ పాల్గొన్నారు.

నేటి నుంచి బాస్కెట్‌బాల్ శిక్షణ

ప్రజాశక్తి - పెదపూడి

మామిడాడ బాస్కెట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గొల్లల మామిడాడలో నేటి నుంచి మే 31 వరకూ ఉచితంగా బాస్కెట్ బాల్ ఉచిత శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించినున్నట్లు అసోసియేషన్ అధ్యక్షులు గొలుగూరి గౌరీశంకర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వేసవిలో విద్యార్థులు బాస్కెట్ బాల్ క్రీడకు సంబంధించి ప్రారంభం నుంచి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. నెల రోజులపాటు జరిగే ఈ శిక్షణా శిబిరం ప్రతీ రోజు ఉదయం 5 గంటల నుంచి 9 గంటల వరకూ, సాయంత్రం 5 నుంచి రాత్రి 8 గంటల వరకు శిక్షణ ఉంటుందని వెల్లడించారు. ఈ సమావేశంలో అసోసియేషన్ కార్యదర్శి చిర్ల వెంకటకృష్ణారెడ్డి, కోశాధికారి ద్వారంపూడి యువరాజారెడ్డి, పాఠశాల వ్యాయామ శిక్షకుడు గోపాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

నీటి సమస్య పరిష్కారానికి టోల్ ఫ్రీ నెంబర్

ప్రజాశక్తి - కాకినాడ

ప్రస్తుత వేసవిలో ఎక్కడైనా మంచినీటి సమస్య ఎదురైతే తమ దృష్టికి తీసుకురావాలని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ జె.వెంకటరావు ప్రజలను సూచించారు. వేసవిలో ప్రజలకు నీటి ఎద్దడి ఏర్పడకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఏ ప్రాంతంలోనైనా నీటి సమస్య ఎదురైతే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1800 4255 990 నెంబర్‌కు కాల్ చేయాలని సూచించారు. ముఖ్య ప్రాంతాలలో చలివేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు.

మద్యాన్ని ప్రోత్సహించే పార్టీలకు బుద్ధి చెప్పాలి

ప్రజాశక్తి - పిఠాపురం

మద్యం అనర్థాలపై అవగాహన కల్పిస్తున్న నాయకులు

పట్టణంలోని స్థానిక రామా టాకీస్ సెంటర్ వద్ద మద్యం, మాదక ద్రవ్యాల వ్యతిరేక ప్రచార కమిటీ ఆధ్వర్యంలో ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా శానిటేషన్ వర్కర్స్‌కి మద్యపానం వల్ల కలిగే అనర్థాల కోసం వివరించారు. ఈ సందర్భంగా నాయకులు ఎన్.సూర్య నారాయణ మాట్లాడుతూ మద్యం వల్ల అనేక కుటుంబాలు చిన్నభిన్నమై పోతున్నాయన్నారు. భారత రాజ్యాంగం అందించిన హక్కు ప్రకారంగా ప్రజలను పరిపాలించండి, కానీ ప్రజల చేత తాగించొదన్నారు. పాలకులు నాణ్యమైన విద్య, నాణ్యమైన వైద్యం అందించాలన్నారు. రాబోయే ఎన్నికల్లో ఓటు అనే ఆయుధంతో మద్యాన్ని ప్రోత్సహించే అన్ని రాజకీయ పార్టీలకు బుద్ధి చెప్పాలని కోరారు. మేడే వర్ధిల్లాలి ప్రపంచ కార్మికులారా ఏకంకండి అనే నినాదంతో కార్మికులందరూ మద్యపానానికి దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మద్యం మాదకద్రవ్యాల వ్యతిరేక ప్రచార కమిటీ, జన విజ్ఞాన వేదిక, ప్రజా సంఘాల నాయకులు వేమగిరి తరుణ్, కరణం విశ్వనాథం, సతీష్, ముత్యాల అప్పారావు, అమ్ములు పాల్గొన్నారు.

పెద్దాపురంలో మెగా రక్తదాన శిబిరం

ప్రజాశక్తి - పెద్దాపురం

రక్తదానం చేస్తున్న యువకులు

శ్రీ లలిత ఎంటంప్రైజెస్ ఇండస్ట్రీస్ డైరెక్టర్ మట్టే ఆదిశంకర్ జన్మదిన వేడుకల సందర్భంగా మండలంలోని వాలు తిమ్మాపురం రహదారిలోని శ్రీ లలిత ఇండస్ట్రీస్‌లో మంగళవారం మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. పెద్దాపురం రోటరీ బ్లడ్ సెంటర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ రక్తదాన శిబిరంలో 150 ప్యాకెట్ల రక్త సేకరణ జరిగింది. ఈ కార్యక్రమంలో సిటిఓ నిమ్మకాయల శ్రీలక్ష్మి మాట్లాడుతూ ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలన్నారు. రక్తదానం వల్ల ఎందరినో ప్రాణాపాయ స్థితి నుంచి రక్షించవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో మట్టే సత్య ప్రసాద్, గ్రంధి వెంకటేశ్వరరావు, కుజులూరి నాగరాజు, కెఎస్ఆర్‌కె.చౌదరి, జల్లూరి సూర్యనారాయణ, తోలాపు సత్యనారాయణ, దేవత రాజేష్‌కుమార్, ఇమ్మిడిశెట్టి ప్రదీప్, పాలకుర్తి మణికాంత్, రమణమూర్తి, విజయకుమార్, రవికృష్ణ పాల్గొన్నారు.

జెసిబితో తవ్వి ట్రాక్టర్‌పై తరలిస్తున్న వైనం

యథేచ్ఛగా మట్టి తవ్వకాలు

ప్రజాశక్తి - జగ్గంపేట

చెరువు మట్టికి డిమాండు ఉండటంతో జగ్గంపేట మండలంలోని పలు చెరువుల్లో తవ్వకాలు చేస్తున్నారు. జగ్గంపేట శివారు పారి పిల్లమ్మ తల్లి చెరువు మట్టిని యథేచ్ఛగా తరలిస్తున్నారు. స్థానిక ప్రజా ప్రతినిధుల అండదండలతో గత రెండు రోజులుగా మట్టిని తరలిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదనే అరోపణలు వినిపిస్తున్నాయి. ఐతే ఇదంతా అధికారుల కనుసన్నలోనే జరుగుతుందని పలువురు బహిరం గంగా ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి చెరువులలోని మట్టి తవ్వకాలను నిలువరించాలని ప్రజలు కోరుతున్నారు.

పిఠాపురంలో అభ్యర్థులు వీరే - గుర్తులు ఇవే

ప్రజాశక్తి - పిఠాపురం

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో 37వ పిఠాపురం అసెంబ్లీ నియోజక వర్గానికి సంబంధించి 13 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. 23 మంది అభ్యర్థులు నామినేషన్లు వేయగా 26వ తేదీ నామినేషన్ల పరిశీలన ఒక నామి నేషన్‌ను ఎన్నికల అధికారులు తిరస్కరిం చారు. నామినేషన్లు ఉపసంహరణ సోమ వారం ముగియడంతో 9మంది అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను ఉపసంహరించుకున్నారు. దీంతో పోటీలో 13 మంది అభ్యర్థులు ఉన్నారు.

అభ్యర్థులు - గుర్తులు

బహుజన సమాజ్ పార్టీ తరపున ప్రత్తిపాటి బుల్లి రాజు(ఏనుగు), భారత జాతీయ కాంగ్రెస్ తరపున మాదేపల్లి సత్యానందరావు(హస్తం), యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ తరపున వంగా గీత(సీలింగ్ ఫ్యాన్), జనసేన పార్టీ తరపున పవన్ కళ్యాణ్ (గాజుగ్లాస్), జైభీమ్ రావ్ భారత్ పార్టీ తరపున జగ్గారపు మల్లికార్జున(కోటు), భారతచైతన్య యువజన పార్టీ అభ్యర్థి తమన్నా సింహాద్రి(చెరుకు రైతు), తెలుగు జనతా పార్టీ తరపున పెద్దింశెట్టి వెంకటేశ్వరరావు (మైక్), పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా తరవున మద్దూరి వీరబాబు (ఫ్లూట్), స్వతంత్ర అభ్యర్థులుగా ఈటి జగదీష్ (బ్యాటరీ టార్చి), ఏడిద భాస్కరరావు (టెలివిజన్), గౌరీమణి బోలిశెట్టి(లెటర్ బాక్స్), నాగం సూరిబాబు(డిష్ అంటెన్న), సాయి సూర్య నిఖిల్ వేగిశెట్టి (బెలూన్) లు పోటీలో ఉన్నారు.

గాండ్ల కులస్తులతో నాగబాబు సమావేశం

ప్రజాశక్తి - పిఠాపురం

గాండ్ల తెలుకుల జెఎసి ప్రతినిధులతో నాగబాబు

నియోజకవర్గంలోని గాండ్ల తెలుకుల, దేవ తిలకుల ఐక్యకార్యచరణ సమితి ప్రతినిధులు జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగబాబుతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయా సామాజికవర్గాలు ఎదుర్కొంటున్న సమస్యలను వినతిపత్రం రూపంలో నాగబాబుకు అందచేశారు. ఈ సమావేశంలో సమితి నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో 10 లక్షలకు పైగా జనాభా కలిగిన గాండ్ల కులస్తులు నిర్లక్ష్యానికి గురికాబడుతున్నామని అన్నారు. సామాజిక, రాజకీయ, ఆర్థిక, విద్యా పరమైన అభివృద్ధికి నోచుకోవడం లేదన్నారు. ప్రభుత్వం నుంచి సహకారం లేక 70 శాతం కుటుంబాలు కుల వృత్తికి దూరమై కూలీలుగా బ్రతకాల్సిన దుస్థితి నెలకొన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. నెలకు కనీసం 300 యూనిట్ల వరకూ విద్యుత్ రాయితీ ఇచ్చే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా నాగబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో న్యాయమైన సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సినీ నటులు బాలాజీ, సమితి ప్రతినిధులు గోసు సుబ్బారావు, అడ్డా వీర వెంకట రాజు, దాడి సత్యనారాయణ, చిట్టాల సూర్యనారాయణమూర్తి, బొర్రా మధుసూదన్, కాశిన సత్యనారాయణ, తిరుపతి హరగోపాల్ పాల్గొన్నారు.

ఘనంగా ముత్యాలమ్మ తీర్థం

ప్రజాశక్తి - తాళ్లరేవు

సుంకరపాలెం గ్రామ దేవత ముత్యాలమ్మ తీర్థం మంగళవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా గరగనృత్యాలు, డప్పు వాయిద్యాలతో కళాకారులు సందడి చేశారు. ఆలయ కమిటీ తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. స్థానిక సర్పంచ్, మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు టిల్లపూడి నాగేశ్వరరావు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పూజలు చేస్తున్న సర్పంచ్ నాగేశ్వరరావు

తహశీల్దార్‌తో మాట్లాడుతున్న నాయకులు

మేడే కార్యక్రమానికి అనుమతి

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

నేడు జరగబోయే మేడే కార్యక్రమం చేసుకోవడానికి రెవెన్యూ కార్యాలయం నుంచి అనుమతి లభించినట్లు సిపిఎం నాయకులు జి.అప్పారెడ్డి, కె.నాగేశ్వరరావు, జివి.సుబ్బారెడ్డి, సిహెచ్.పద్మాకర్ తెలిపారు. మంగళవారం తహశీల్దార్‌ను కలిసి వినతిపత్రాన్ని అందించారు. మేడే సందర్భంగా కార్మికులు నిర్వహించకునే కార్యక్రమాలకు అనుమతి ఇవ్వాలని వారు కోరారు. ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున మేడే కార్యక్రమం భారీ స్థాయిలో నిర్వహిస్తామని, ఈ సందర్భంలో తహశీల్దార్ నుంచి అనుమతులు కోరినట్లు తెలిపారు. ఆయన సానుకూలంగా స్పందించి మేడే కార్యక్రమానికి అనుమతులు ఇచ్చారని తెలిపారు.

సిబ్బందితో మాట్లాడుతున్న పరిశీలకులు

ప్రశాంతంగా ఎన్నికలు

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

ఈనెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని ఎన్నికల పరిశీలకులు గణేష్ సూచించారు. మంగళవారం కొత్తపల్లిలోని పలు పోలింగ్ కేంద్రాలను ఆయన తనిఖీ చేశారు. ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా బాధ్యతలను నిరవ్హించి ఎన్నికలు సజావుగా నిర్వహించాలని ఎన్నికల అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ వెంకటనారాయణ, ఇఒపిఆర్‌డి ఎంఎస్.భాస్కర్, వ్యవసాయాధికారి జోగిరాజు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

పింఛన్ల సొమ్ము ఖాతాల్లో జమ

ప్రజాశక్తి - కాకినాడ

సామాజిక భద్రతా పింఛన్లను నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోనే జమ చేస్తామని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ జె.వెంకటరావు తెలిపారు. ఖాతాల్లో జమ చేసేందుకు అవకాశం లేని వారికి మాత్రం ఇళ్ల వద్దకు పంపిస్తామన్నారు. పింఛన్ల పంపిణీ ప్రక్రియపై సంబంధిత అధికారులు, సిబ్బందికి మంగళవారం ఈ మేరకు ఆదేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కాకినాడ కార్పొరేషన్ పరిధిలో 30,729 సామాజిక భద్రతా పింఛన్లకు గాను 23,935 మందికి ఒకటవ తేదీన నేరుగా ఖాతాలోనే జమ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. దివ్యాంగులు, అత్యంత వృద్ధాప్యంలో ఉన్న మిగిలిన 6,794 మందికీ సచివాలయ సిబ్బంది ద్వారా నేరుగా ఇళ్ల వద్దకే పింఛన్లు అందిస్తామన్నారు. వీలైతే మంగళవారం సాయంత్రానికే ఇళ్ల వద్ద పింఛన్లు అందించే ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఎండల తీవ్రత దృష్ట్యా పింఛన్ దారులు ఎవ్వరూ సచివాలయాలకు వెళ్ళవద్దని కమిషనర్ సూచించారు.

సత్యప్రభ ఇంటింటా ప్రచారం

ప్రజాశక్తి - రౌతులపూడి

మండలంలోని బలరామపురం, ఎస్ అగ్రహారం గ్రామాల్లో టిడిపి ప్రత్తిపాడు నియోజకవర్గ అభ్యర్థి వరుపుల సత్యప్రభ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి మేనిఫెస్టో కరపత్రాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు సత్యనారాయణ, ఎంపిటిసి సభ్యులు సోమరౌతు రవి, నాయకులు కిల్లాడ వరహాలు, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలపై అవగాహన

అభ్యర్థుల సమావేశంలో పాల్గొన్న పరిశీలకులు కమల్ కాంత్

ప్రజాశక్తి-గోపాలపురం

ఎస్‌సి అసెంబ్లీ నియోజక వర్గ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులతో సమావేశం నిర్వహించి ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు పై అవగాహన కల్పించామని సాధారణ పరిశీలకులు కమల్ కాంత్ సరోఛ్, నియోజక వర్గ రిటర్నింగ్ అధికారి కే ఎల్ శివ జ్యోతి తెలియజేశారు. మంగళవారం ఉదయం స్థానిక తహసీల్దార్ కార్యాలయం నందు సార్వత్రిక ఎన్నికల్లో నిలబడిన గోపాలపురం ఎస్‌సి అసెంబ్లి నియోజక వర్గ అభ్యర్థులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గోపాలపురం రిటర్నింగ్ అధికారి కెఎల్.శివ జ్యోతి మాట్లాడుతూ సోమవారం నామినేషన్ల స్క్రూటిని ఉపసంహరణ అనంతరం 10 మంది అభ్యర్థులు పోటిలో ఉన్నట్లు తెలిపారు. ఇప్పటికే పోటిలో నిలిచిన అభ్యర్థులకు ఎన్నికల కమిషన్ నిర్దేశించిన నియమావళి అందజేశామన్నారు. ఖర్చులకి సంబంధించి ఏరోజు ఖర్చులు ఆరోజు జవాబుదారీతనం కలిగి ఉండేలా ఆర్వో సంతకం తో కూడిన రిజిస్టర్ అందచేశమని, సంభందిత ఖర్చులను ఎప్పటి కప్పుడు అకౌంటింగ్ బందాలతో నిర్ధారణ చేసుకోవలన్నారు. ప్రచారం, పర్యటన నేపథ్యంలో అనుమతులు తప్పనిసరి అని పేర్కొన్నారు. రానున్న 12 రోజులు ఈరోజు ఏ కార్యక్రమం నిర్వహిస్తున్నమో అభ్యర్థులకు ముందుగా తెలియ చేయనున్నట్లు తెలిపారు. ర్యాండమైజేషన్, హోమ్ ఓటింగు, పోలింగ్ సిబ్బంది కి పోస్టల్ బ్యాలెట్, మైక్రో అబ్జర్వర్స్, అత్యవసర సేవలు నిర్వహించే వారికి ఏ ఏ రోజుల్లో పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ ఉంటుందో సమాచారం అందించి రశీదు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా కమల్ కాంత్ సరోఛ్ మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పోటిలో ఉన్న అభ్యర్థులు కచ్చితంగా పాటించాలని కోరారు. అనుమతులకు లోబడి అసెంబ్లి నియోజక వర్గ పరిధిలోనే పర్యటనలు ఉండాలని కోరారు. నియోజక వర్గ సాధారణ ఎన్నికల పరిశీలకులుగా ధవళేశ్వరం కాటన్ గెస్ట్ హౌస్ నందు ఉదయం 9 నుంచి 10 వరకు మే 12 వ తేదీ వరకు రాజకీయ పార్టీలకు, ప్రజలకి అందుబాటులో ఉంటామని తెలియజేశారు. ఎన్నికలకి సంబంధించిన ఎటువంటి ఫిర్యాదులనైనా నేరుగా అందచెయ్యా వచ్చునని, లేదా ఫోన్ నంబర్ 8977935106 ను ఫోను ద్వారా ఫిర్యాదు చేయవచ్చునని ఆయన తెలియ చేశారు. వ్యయ పరిశీలకులు రోహిత్ నగర్ మాట్లాడుతూ, ఖర్చుల విషయంలో కచ్చితత్వం పాటించాలని స్పష్టం చేశారు. అభ్యర్థులకు నిర్దేశించిన విధంగా ఖర్చులు రూ.40 లక్షలకు మించకుండా చూసుకోవాలి అని పేర్కొన్నారు. విజిలెన్స్ అధికారులు క్షేత్ర స్థాయిలో తనిఖీలు నిర్వహించి, ఆయా అభ్యర్థులు ఖాతాలో ఖర్చులుగా చూపిస్తారని అన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కమల్‌కాంత్ తదితరులు

గోపాలపురం నియోజకవర్గంలో పోటీలో ఉన్న అభ్యర్థుల వివరాలు

1) వైసిపి-తానేటి వనిత 2) బిఎస్ పి-భారతరావు సిర్రా 3) టిడిపి-మద్దిపాటి వెంకటరాజు 4) ఇండియన్ నేషనల్ కాంగ్రెస్-సోడదాసి మార్టిన్ లూథర్ 5) జాతీయ జనసేన పార్టీ-పెనుమాక వెంకటరత్నం 6) ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్-బాతుల వేణు 7) జై భారత్ నేషనల్ పార్టీ-శ్రీనివాసరావు ములగాల .. స్వతంత్ర అభ్యర్థులుగా 8) దొడ్డిగర్ల నాగార్జున 9) ముక్కవల్లి వెంకటరమణ 10) రాపాక హరీష్ కుమార్.

సమావేశంలో తహశీల్దార్ వనజాక్షి, ట్రయినీ డిప్యూటీ కలెక్టర్ పి. సువర్ణ, పోటీలో నిలిచిన అభ్యర్థులు, వారీ ప్రతినిథులు తదితరులు పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి - ఆలమూరు

మండల కేంద్రమైన ఆలమూరులో మంగళవారం బార్ అసోసియేషన్ నందు 2024-25 ఏడాదికి నూతన కార్యవర్గ ఎన్నికలు మంగళవారం ప్రశాంతంగా నిర్వహించారు. ఇక్కడ ఆలమూరు బార్ అసోసియేషన్ అధ్యక్ష పదవికి న్యాయవాది కెవివి.సాయిరాం, న్యాయవాది జొన్నపల్లి సత్యనారాయణ, న్యాయవాది కప్పల సునీల్ కుమార్ వేర్వేరుగా నామినేషన్లు వేసి పోటీ పడ్డారు. స్థానిక బార్ అసోసియేషన్ నందు ఎన్నికల అధికారిగా సీనియర్ లాయర్ అంగర బిందు మాధవరావు పర్యవేక్షణలో ఈ ఎన్నికలు మంగళవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు జరిగాయి. అనంతరం ఓట్ల లెక్కింపులో జొన్నపల్లి సత్యనారాయణకి 30 ఓట్లు రాగా, కప్పల సునీల్ కుమార్‌కి 19 ఓట్లు వచ్చాయి. సాయిరామ్‌కి ఒక్క ఓటు దక్కలేదు. దీంతో 11 ఓట్లతో న్యాయవాది జొన్నపల్లి సత్యనారాయణ అధ్యక్షు లుగా విజయం సాధించినట్లు ఎన్నికల నిర్వాహకులు ప్రకటించారు. అయితే వైస్ ప్రెసిడెంట్ వి.నరసింహమూర్తి, సెక్రటరీ సిహెచ్.సతీష్, జాయింట్ సెక్రటరీ జి.రాజశేఖర్, ట్రెజరర్ బీ.విద్యప్రసన్నలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బార్ అసోసియేషన్‌లో మొత్తం 53 మంది సభ్యులుండగా 49 మంది న్యాయవాదులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలాగే న్యాయవాదులు ఎన్నికల్లో విజయం సాధించిన కార్యవర్గం సభ్యులకు అభినం దనలు తెలిపారు. ఈ సందర్భంగా జొన్నపల్లి మాట్లాడుతూ బార్ అసోసి యేషన్ అధ్యక్షునిగా ఎన్నిక కావడానికి సహకరించిన న్యాయవాదులందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ బార్ అసోసియేషన్ అభివృద్ధికి అందరి సహకారంతో పాటుపడతానని పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో ఎన్నికల సహాయ అధికారులుగా ఎస్.సత్యనారాయణ, ఎం.మహేశ్వరరావు వ్యవహరించారు.

అధ్యక్షుడు జొన్నపల్లికి అధికారపత్రం అందజేస్తున్న నిర్వాహకులు

బ్రోచర్లు ఆవిష్కరిస్తున్న సంఘమిత్ర సిబ్బంది

'శాప్' ఆధ్వర్యంలో యోగా పై శిక్షణ

ప్రజాశక్తి-నల్లజర్ల

దూబచర్ల గ్రామంలో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ (సాప్) వారి ఆధ్వర్యంలో వేసవి శిక్షణా తరగతుల బ్రోచర్‌ను సంఘమిత్ర విద్యాలయ నందు ఆవిష్కరించినట్లు ప్రముఖ యోగాసనాచార్యులు, ఫిజికల్ డైరెక్టర్ జెడ్‌పి హైస్కూల్ దూబచర్లకు చెందిన దూబకుంట్ల రాజారావు తెలియజేశారు. ఈ శిక్షణ మే 1 తేదీ నుంచి 31వ తేదీ వరకు ఉంటుందని ఈ శిక్షణలో చిన్న పిల్లల నుండి కాలేజీ స్టూడెంట్స్ వరకు వినియోగించుకోగలరని తెలియజేశారు. ఈ శిక్షణలో ఉదయం 6 గంటల నుంచి 7 గంటల వరకు యోగా ప్రత్యేక శిక్షణ మరియు 7 గంటల నుంచి 8 గంటల వరకు చెస్ లో ప్రత్యేక శిక్షణ ఇస్తారన్నారు. ఈ సందర్భంగా సంఘమిత్ర స్కూల్ డైరెక్టర్ మాట్లాడుతూ వేసవి శిక్షణ అనంతరం యోగ, చెస్‌ల్లో పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి పార్డ్ ఇండియా స్వచ్ఛంద సేవా సంస్థ వారిచే మెడల్స్ సర్టిఫికెట్స్ ఇస్తానని తెలియజేశారు. కార్యక్రమంలో స్కూల్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

శిబిరంలో రక్తదానం చేస్తున్న యువకుడు

అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

ప్రజాశక్తి-మండపేట

రోటరీ క్లబ్ వారి సహకారంతో అమ్మ ఫౌండేషన్ మెగా రక్తదాన శిబిరాన్ని మంగళవారం మండపేట కన్యకా పరమేశ్వరి ఆలయం వద్ద నిర్వహించారు. అమ్మ ఫౌండేషన్ స్థాపించిన ఐదు సంవత్సరముల కాలంలో స్నేహితుల ప్రోత్సాహంతో మండపేట నియోజకవర్గం లో సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఇమ్మడిశెట్టి నాగభూషణం తెలిపారు, సామాజిక మాధ్యమాల ద్వారా ఇచ్చిన పిలుపునకు స్పందించి సుమారు 100 మంది రక్తదానం చేసేందుకు తరలి వచ్చినట్లు తెలిపారు. ఇప్పటికే కొన్ని సంవత్సరాలుగా పలు రక్తదాన శిబిరాల్లో 98 సార్లు రక్తం ఇచ్చి ఎందరికో ప్రాణదాతైన ఎస్‌కె.వల్లి మీరా ను అమ్మ ఫౌండేషన్ సభ్యులు సత్కరించి అభినందించారు, సంస్థ పిలుపుకు స్పందించి రక్తదాతలైన వారిని అమ్మ ఫౌండేషన్ సభ్యుల చేతుల మీదుగా పక్షుల మేతలను, పూల కుండీలను బహూకరించారు. ార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం పెద్దలు బోనగిరి శ్రీరామ చంద్ర మూర్తి, మన్యం ప్రసాద్, నూలు వీర వేంకట సూర్య నారాయణ ముర్తి, రాజు, కొనగళ్ళు విశ్వనాథం, సంకా సూర్యనారాయణ, నాళం కిట్టు, బోనగరి సుబ్బారావు, మారపాటి ప్రసాద్, పెరుమాళ్ళ రుద్రవాసూరం, నల్లమిల్లి వెంకట కష్ణా రెడ్డి,భీమరాజు తదితరులు పాల్గొన్నారు...

చెత్తకుప్పలో ఎగసిన మంటలు

అధికారుల అప్రమత్తతతో తప్పిన ముప్పు

ప్రజాశక్తి-తాళ్లపూడి

అధికారులు సకాలంలో స్పందించడంతో మండలంలోని వేగేశ్వరపురంలో అగ్నిప్రమాదం తటిలో తప్పింది. అఖండ గోదావరి గుడిగట్టు పక్కనే భారీగా చెత్త వేస్తుంటారు. అయితే ఈ చెత్త వద్ద మంగళవారం మధ్యాహ్నం మంటలు చెలరేగాయి. మంటల కారణంగా పొగలు కమ్ముకోవడంతో ఎదురెదురుగా వచ్చే వాహనాలు సైతం కానరాలేదు. ఈ చెత్త పక్కనే అనేక కుటుంబాలు వారు తాటాకిళ్లలో నివసిస్తున్నారు.. పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ వెంటనే అగ్నిమాపక శాఖ కి సమాచారం అందించడంతో సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. అధికారుల స్పందనతో భారీ ప్రమాదం తప్పిందని చెప్పవచ్చు. ఈ ఘటనకు కారణం ఏంటనేది తెలియరాలేదు.

మంటలను అదుపు చేస్తున్న అగ్నిమాపక సిబ్బంది

పింఛన్ల పంపిణీపై ఎంపిడిఒ సమీక్ష

ప్రజాశక్తి -మామిడికుదురు

పింఛన్ పంపిణీ విధానంపై మామిడికుదురు మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం పంచాయతీ కార్యదర్శులతో ఎంపిడిఒ ఎస్.వేణుగోపాల్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మామిడి కుదురు మండల పరిధిలో 10,221 మంది పింఛను దారులకు రూ.2 కోట్ల 93 లక్షల 91వేలు పంపిణీ చేసేందుకు కార్యాచరణ చేపట్టామన్నారు. ప్రభుత్వ ఆదేశాల కనుగుణంగా పింఛన్లు అందజేస్తామన్నారు 7,313 మందికి రూ.2 కోట్ల 19 లక్షల 45,వేలు లబ్ధిదారుల ఖాతాలో డిబిటి ద్వారా జమ చేస్తామన్నారు 2,906 మందికి రూ.74 లక్షల 46 వేలు సచివాలయ ఉద్యోగుల ద్వారా ఇంటి వద్ద నే అందజేసేందుకు కార్యాచరణ చేపట్టామన్నారు మంచం పైనుంచి లేవలేని వారు లేవలేని వికలాంగులకు, దీర్ఘకాలిక రోగులకు ఇంటి వద్దనే పెన్షన్ అందిస్తామన్నారు

కార్యదర్శులతో సమీక్షిస్తున్న ఎంపిడిఒ

మద్యం కోసం బారులు

ప్రజాశక్తి-రామచంద్రపురం

రోజురోజుకు పెరుగుతున్న ఎండలు వేడి తో పాటు ఎన్నికల వేడి పెరగడంతో మద్యం ప్రియులు మద్యం షాపులకు ఎగబడుతున్నారు. ఎన్నికల నిబంధన వచ్చిన తర్వాత సాయంత్రం సమయంలో దొరకకపోవడంతో ఉదయం షాప్ తీసిన వెంటనే మద్యం వద్ద మద్యం ప్రియులు ఎగబడుతున్నారు. నిబంధన ప్రకారం సరఫరా అవుతున్న మద్యం మధ్యాహ్నానికి సేల్స్ పూర్తిగా అవడంతో ఇక సాయంత్రం అమ్మకాలు ఉండటం లేదు. దీంతో మద్యం ప్రియులు బెల్టు షాపులకు ఎగబడుతున్నారు. ఇదే అదనంగా బెల్ట్ షాప్ యజమానులు ఒక్కో మద్యం సీసాపై సీసాపై రూ.50 నుంచి రూ.100 వరకు అదనంగా వసూలు చేస్తూ వినియోగదారుల జేబులకు చిల్లులు పెడుతున్నారు. ఎన్నికల సమయంలో ఆయా అభ్యర్థులు కూడా మద్యం ను ప్రోత్సహిస్తునందున అమ్మకాలు మరింత పెరిగాయి. షాప్ తీసే వరకు యువకులు 10 గంటల నుండి పడిగాపులు పడుతున్నారు. జనం రద్దీ తట్టుకోలేక విక్రయాలకు క్యూలు పెట్టి విక్రయిస్తున్నారు.

ఎర్ర పోతవరం షాప్ వద్ద మద్యం వద్ద రద్దీ

టిడిపి నుంచి 'పరమట' సస్పెన్షన్

ప్రజాశక్తి -అమలాపురం

అమలాపురం నియోజకవర్గం టిడిపి రెబల్ అభ్యర్థి పరమట శ్యామ్ కుమార్‌ను ఆ పార్టీ అధిష్టానం మంగళవారం పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. పార్టీ నియమ నిబంధనలను అతిక్రమించి ఇండిపెండెంట్‌గా నామినేషన్ దాఖలు చేయడంతో శ్యామ్‌కుమార్‌ను పార్టీ అధిష్టానం సస్పెండ్ చేసింది. పార్టీ సీనియర్ నేతలు శ్యామ్ కుమార్ ను బుజ్జగించే ప్రయత్నంలో విఫలమయ్యారు. పార్టీ తనకు టిక్కెట్ ఇవ్వని నేపథ్యంలోనే ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తున్నానని శ్యామ్ కుమార్ మీడియాకు తెలిపారు. శ్యామ్ కుమార్‌ను టిడిపి సస్పెండ్ చేసిందని ఆయనకు పార్టీ నాయ కులు, కార్యకర్తలు, అభిమానులు మద్దతు తెలపవలసిన అవసరం లేదని పార్టీ నాయ కులు తెలిపారు. పార్టీ నియమ నిబంధనలకు కట్టుబడిన వారు ఎవరైనా సరే కఠిన చర్యలు తప్పవని పార్టీ నాయకులు సందర్భంగా తెలిపారు.

ప్రచారంలో పాల్గొన్న పిల్లి దంపతులు, సందీప్

నేమాంలో నానాజీ గెలుపు కోసం ప్రచారం

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

మండలంలోని నేమాం గ్రామంలో జనసేన అభ్యర్థి పంతం నానాజీ గెలుపుకోసం మాజీ ఎంఎల్ఎ పిల్లి అనంతలక్ష్మి, నియోజకవర్గ కో-ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణమూర్తి, పంతం నానాజీ తనయుడు సందీప్ మంగళవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కూటమి అధికారంలోకిస్తే అమలు చేసే పథకాలను, వాటి ద్వారా ప్రజలకు అందే లబ్ధిని ప్రజలకు వివరించారు. సూపర్ సిక్స్ పథకాలకు సంబంధించిన కరపత్రాలను ప్రజలకు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...మార్పు కావాలంటే కూటమి ప్రభుత్వం రావాలన్నారు. ఐదేళ్ల వైసిపి పాలనలో రాష్ట్రంలో దోపిడీ, విధ్వంసం తప్ప అభివృద్ధి జరగలేదన్నారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా అరాచకాలు, దోపిడీలు జరిగాయన్నారు. ప్రజలు ప్రశాంతంగా బతకాలంటే కూటమి అభ్యర్థులను గెలిపించి చంద్రబాబును ముఖ్యమంత్రిని చేయాలన్నారు. టిడిపి ఆధ్వర్యంలో 16 లక్షల మంది విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ అందిందన్నారు. ప్రస్తుతం జగన్ ప్రభుత్వం 8 లక్షల మందికి కూడా పూర్తిస్థాయిలో ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వలేక పోయిందన్నారు. టిడిపి హయాంలో వేలాది మంది విద్యార్థులకు అంబేద్కర్ విదేశీ విద్య ద్వారా విదేశీ చదువులు అందాయన్నారు. దీన్ని జగన్ రద్దు చేశారన్నారు. చదువు పూర్తి చేసిన విద్యార్థులు ఉద్యోగాల్లేక దిక్కుతోచని స్థితిలో ఉన్నారన్నారు. చంద్రబాబు సిఎం అయితేనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమన్నారు. స్వర్ణాంధ్ర సాకారం కోసం బాబును మళ్లీ సీఎంగా చేయాలని కోరారు. ఈ సందర్భంగా రెండు ఓట్లు గ్లాసు గుర్తుపై వేసి కూటమి అభ్యర్థులు పంతం నానాజీ, తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్‌లను గెలిపించాలని అభ్యర్థించారు. ఈ ప్రచారంలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న పరమట శ్యామ్‌కుమార్

ఆరోపణలు నిరూపిస్తే రాజకీయాలకు దూరం

స్వతంత్ర అభ్యర్థి శ్యామ్‌కుమార్

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

తనపై ఆరోపణలు నిరూపిస్తే శాశ్వతంగా రాజకీయాల నుంచి తప్పుకుంటానని అమలాపురం నియోజకవర్గం స్వతంత్ర అభ్యర్థి పరమట శ్యామ్‌కుమార్ తెలిపారు. మంగళవారం అమలాపురం మేధా గార్డెన్‌లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. 29 ఏళ్లుగా టిడిపికి సేవ చేశానన్నారు. ఐదు సార్లు టికెట్ విషయంలో తనను అధిష్టానం మోసం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గ ప్రజలందరి సహకారంతోనే నామనేషన్ దాఖలు చేశానన్నారు. అందరి ప్రజల మద్దతు తనకు ఉందన్నారు. ఓటమి భయంతోనే తనపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారన్నారు. నిజంగా చితశుద్ధి ఉంటే ఆరోపణలను నిరూపించాలన్నారు. తాను డబ్బులకు లొంగే వ్యక్తిని కాదన్నారు. టిడిపి నుంచి వచ్చిన ఆఫర్‌ను సనా సతీష్ తన వద్ద ప్రస్తావిస్తే తిరస్కరించానని తెలిపారు. తనకు ఎన్నికల్లో ఈల గుర్తు వచ్చింది, మరింత ఉత్సాహంతో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తామని తెలిపారు. అమలాపురం ప్రజలు తనకే పట్టం కట్టబోతున్నారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఆయన వెంట యళ్ల జగ్గారావు, ఇంటిపల్లి నాగబాబు, బుడ్డిగ శ్రీను, తొత్తరముడి సాయి, భీమమహేష్ పాల్గొన్నారు.

రౌతులపూడి మండలంలో ప్రచారం నిర్వహిస్తున్న పల్లం రాజు తదితరులు

కాంగ్రెస్‌తోనే రాష్ట్రం అభివృద్ధి

ప్రజాశక్తి - జగ్గంపేట, రౌతులపూడి

రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందాలంటే కేవలం కాంగ్రెస్‌తోనే సాధ్యమని కాంగ్రెస్ పార్టీ కాకినాడ పార్లమెంటు నియోజకవర్గ అభ్యర్థి మల్లిపూడి మంగపతి పల్లంరాజు అన్నారు. మంగళవారం జగ్గంపేట, రౌతులపూడి మండలాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జగ్గంపేట నియోజకవర్గ అభ్యర్థి మరోతి శివగణేష్, ప్రత్తిపాడు ఎంఎల్ఎ అభ్యర్థి నీరుకొండ సత్యనారాయణలతో కలిసి ఈ ప్రచారాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్‌తోనే ప్రత్యేక హోదా సాధ్యమన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదాను తీసుకురావడంలో టిడిపి, వైసిపి ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయన్నారు. జాతీయ స్థాయిలో పంచ న్యాయాలు పేరుతో 25 గ్యారంటీలు, రాష్ట్రంలో మరో 9 గ్యారెంటీలతో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో రూపొందిచిందన్నారు. ప్రతి ఇంట్లో ఒక మహిళకు నెలకు రూ.8,333 అందిస్తామని, రైతులకు రూ.2 లక్షల వరకూ రుణమాఫీ చేస్తారన్నారు. యువతకు 30 లక్షలు ఉద్యోగాలు మొదటి సంవత్సరంలోనే ఇస్తామని, ఉపాధి కూలీలు కనీస వేతనం రూ.400 చేస్తామని తెలిపారు. వృద్ధులకు రూ.4 వేలు, వికలాంగులకు రూ.6 వేలు పెన్షన్ అమలు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీవత్సవాయి సత్యనారాయణరాజు, డాక్టర్ నక్క సత్యనారాయణ, చంద్రమౌళి, వెంకట రత్నం, బొల్లం బాపిరాజు, కొండా శ్రీను పాల్గొన్నారు.

పేరు మార్చుకునేందుకు ముద్రగడ సిద్ధం కావాలి

ప్రజాశక్తి - జగ్గంపేట

పిఠాపురంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గెలవడం ఖాయమని, మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం తన పేరును మార్చుకోవడానికి సిద్ధంగా ఉండాలని జనసేన పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షులు తుమ్మల రామస్వామి అన్నారు. మంగళవారం స్థానికంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పవన్ గెలిస్తే పేరు మార్చుకుంటానని ముద్రగడ చేసిన వ్యాఖ్యలపై ఆయన స్పందించారు. ముద్రగడ పేరే మార్చుకుంటారా? కులాన్ని కూడా మార్చుకుంటారా? అని ప్రశ్నించారు. దేశంలో ఎక్కడైనా మతాలు మార్చుకోవడం చూశామని, కానీ కులాలు మార్చుకోవడం ఎక్కడ చూడలేదన్నారు. పవన్ కళ్యాణ్ ఏంటో, ఆయన చేసే సేవలు ఏంటో పిఠాపురం నియోజకవర్గ ప్రజలకు తెలుసన్నారు. పిఠాపురంలో పవన్ భారీ మెజార్టీతో గెలవడం ఖాయం అన్నారు. మొన్నటి వరకు జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌గా పనిచేసిన పాఠంశెట్టి సూర్యచంద్ర దేశ విదేశాల్లో ఉన్న జనసేన, పవన్ అభిమానుల పంపిన సొమ్ములతో కార్యక్రమాలు చేశారన్నారు. ఆ సొమ్ములకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. తన వద్ద డబ్బులు లేవన్న

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న రామస్వామి

సూర్యచంద్రకు ఇప్పుడు పది కారుల్లో తిరగడానికి సొమ్ములు ఎలా వచ్చాయన్నారు. అధికార పార్టీతో కుమ్మక్కై ఆ పార్టీ నాయకులు ఇచ్చిన డబ్బులతో ఇప్పుడు పోటీ చేస్తున్నారని ఆరోపించారు. జనసేనను దెబ్బ తీయాలని అధికార పార్టీ జనసేన వ్యతిరేకులకు గాజు గ్లాస్ గుర్తులు వచ్చేలా చేసిందన్నారు. సూర్యచంద్రకి అభిమానులు ఉంటే గాజు గ్లాస్ గుర్తు కాకుండా వేరే గుర్తుపై పోటీ చేస్తే ఎంతమంది అభిమానులు ఉన్నారో ఎంతమంది ఓటర్లు ఉన్నారో తెలిసి పోతుందన్నారు. ఈ సమావేశంలో ప్రత్తిపాడు, జగ్గంపేట జనసేన పార్టీ ఇన్‌ఛార్జులు వరుపుల తమ్మయ్యబాబు, తుమ్మలపల్లి రమేష్, జిల్లా కార్యదర్శి బిదిరెడ్డి శ్రీనివాస్, కిర్లంపూడి, జగ్గంపేట మండల పార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న దొరబాబు

దొరబాబు ముమ్మర ప్రచారం

పెద్దాపురం : పెద్దాపురం మండలం గుడివాడ, జి.రాగంపేట గ్రామాల్లో వైసిపి అభ్యర్థి దవులూరి దొరబాబు మంగళవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాలనలో పేదల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. పేద, అట్టడుగు, బడుగు, బలహీన వర్గాలకు చేసిన సేవలను గుర్తించుకుని వైసిపిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి సభ్యులు గవరసాన సూరిబాబు, వైస్ ఎంపిపి మిరియాల రాజా, కంటే వీర రాఘవరావు, ఆవాల లక్ష్మీ నారాయణ, గోపు మురళి, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పది మంది వాలంటీర్ల రాజీనామా

ప్రజాశక్తి చాగల్లు

చాగల్లు మండలంలో పది మంది వాలంటీర్లు మంగళవారం రాజీనామా చేశారని ఎంపిడిఒ ఎన్.బుజ్జి తెలిపారు. నేలటూరు సచివాలయం పరిధిలో ఆరుగురు, చాగలు-3 సచివాలయం పరిధిలో ఇద్దరు, చాగల్లు-5 సచివాలయం పరిధిలో ఒకరు, ఎస్.ముప్పవరం సచివాలయం పరిధిలో ఒక వాలంటీర్ రాజీనామా చేశారని ఆమె తెలిపారు.

ఓట్లు అభ్యర్థిస్తున్న ఎంఎల్ఎ చినరాజప్ప

చినరాజప్ప ఇంటింటా ప్రచారం

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలంలోని దివిలి, గోరింట గ్రామాల్లో టిడిపి అభ్యర్థి నిమ్మకాయల చినరాజప్ప ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. రాబోయే ఎన్నికల్లో టిడిపి, జనసేన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు నిమ్మకాయల రంగనాగ్, కొత్తిం వెంకట శ్రీనివాసరావు, పి.సతీష్ పాల్గొన్నారు.

మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లండి

టిడిపి మేనిఫెస్టోను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని చినరాజప్ప అన్నారు. మంగళవారం స్థానిక సుధా కాలనీలోని టిడిపి కార్యాలయంలో పట్టణ బూత్ కమిటీ సభ్యుల సమావేశం జరిగింది. సార్వత్రిక ఎన్నికల్లో ప్రచార పని విధానం, ప్రజల్లో అవగాహన కల్పించడం వంటి అంశాలపై దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు విత్తనాల వెంకటరమణ, రాజా సూరిబాబు రాజు, రంది సత్యనారాయణ, తూతిక రాజు, బొడ్డు ఉదయ్‌శంకర్, తాళాబత్తుల సాయి, తదితరులు పాల్గొన్నారు.

బూత్ ఏజెంట్లు అప్రమత్తంగా వ్యవహరించాలి

ప్రజాశక్తి - కాకినాడ రూరల్, కరప

ఈ నెల 13న జరిగే పోలింగ్‌లో బూత్ ఏజెంట్లు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని జనసేన పార్టీ కాకినాడ రూరల్ నియోజకవర్గ అభ్యర్థి పంతం నానాజీ అన్నారు. మంగళవారం కరప మండలంలో వివిధ గ్రామాలకు చెందిన బూత్ ఏజెంట్లకు వాటర్ జాబితాపై అవగాహన కార్యక్రమం జరిగింది. వైసిపి ప్రభుత్వం దొంగ ఓట్లతో గెలవాలని సతవిధాలా ప్రయత్నం చేస్తుందన్నారు. అధికార యంత్రాంగాన్ని అడ్డుపెట్టుకుని, చాలా చోట్ల నకిలీ ఓట్లను చేర్పించారన్నారు. నియోజవర్గంలో అటువంటివి జరగకుండా అప్రమత్తంగా ఉండాలని ఏజెంట్లకు సూచించారు. ఉప్పలంక, గురజానపల్లి, నడకుదురు, పెనుగుదురు, గొర్రెపూడి, పాతర్లగడ్డ గ్రామాల్లో బూత్ ఏజెంట్లకు ఓటర్ల లిస్ట్‌పై అవగాహన కల్పించడం, టిడిపి, బిజెపి కార్యకర్తల పరిచయ కార్యక్రమం జరిగిందన్నారు. నిరుద్యోగులు, రైతులు మహిళలకు, ప్రాధాన్యమిస్తూ కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఉమ్మడి మేనిఫెస్టో అన్ని వర్గాల ప్రజలను ఆకట్టుకుంటుందన్నారు. ఉచిత బస్ ప్రయాణం, ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు, ఇంటింటా కులాయి, బిసిలకు రక్షణ చట్టంతోపాటు మహిళలకు 50 ఏళ్లకే పెన్షన్ సదుపాయం, నిరుద్యోగ భృతి, ఉపాధి అవకాశాల కల్పన వంటివి కూటమి ప్రభుత్వం అందించనుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి పెంకే శ్రీనివాస్ బాబా, కో-ఆర్డినేటర్ కటకంశెట్టి బావి, టిడిపి రూరల్ ఎలక్షన్ కన్వీనర్ నులుకుర్తి వెంకటేశ్వరరావు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏజెంట్ల సమావేశంలో జనసేన అభ్యర్థి పంతం నానాజీ

బూత్ ఏజెంట్ల సమావేశంలో మాట్లాడుతున్న పంతం నానాజీ

60 మంది జనసేనలో చేరిక

కాకినాడ రూరల్ తూరంగి మహాలక్ష్మి నగర్‌కి చెందిన 60 మంది వైసిపి కార్యకర్తలు, జనసేన అభ్యర్థి పంతం నానాజీ సమక్షంలో మంగళవారం పార్టీలో చేరారుఉ. ఈ కార్యక్రమంలో పెమ్మాని కిరణ్ కుమార్, కర్రి జాను ప్రసాద్, పినపోతి రాంబాబులు పాల్గొన్నారు. పవన్ కళ్యాణ్ ఆశయాలు, సిద్ధాంతాలను స్ఫూర్తిగా తీసుకొని వందలాదిగా వైసిపి కార్యకర్తలు జనసేన పార్టీలోకి చేరుతున్నారని పంతం నానాజీ అన్నారు.